ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
మంగళవారం 13, జనవరి 2026 | 16 పేజీలు



## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

2వ పేజీలో...







- 66 కోట్ల కలిసొచ్చింది.. 3 వేల ఎకరాలకు కొత్త జీవం!
- 36 చెరువుల పునర్జన్మ.. పైప్‌లైన్‌లే ప్రాణాధారాలు!
- సాగర్ కెనాల్ నుంచి 9 కిలోమీటర్ల లిఫ్టింగ్ అద్భుతం!
- డెలివరీ సిస్టర్న్ నుంచి గ్రావిటీ - 35 కిలోమీటర్ల జీవ జల పథం!
- ట్రయల్ రన్ విజయంతో కృష్ణమ్మ పరవళ్లు.. రైతుల్లో పండుగ వాతావరణం
- భూగర్భజలాల పెరుగుదల - మత్స్యకారులకు కొత్త ఆశలు
- గిరిజన భూములు సస్యశ్యామలం - తుమ్మల-రేవంత్ అపర భగీరథులు!

# రఘునాథపాలెం వరదాయిని.. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్!

2వ పేజీలో...

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతాలైన రఘునాథపాలెం గ్రామాలు ఎన్నాళ్లుగానో సాగునీటి కోసం ఆశగా ఎదురు చూస్తున్నాయి. వ్యవసాయానికి ఎంతగానో అనువైన భూములున్నా, సాగునీరు అందక పంటల కన్నా పొదలు, బీడు భూములు ఎక్కువ య్యాయి. ఆ దుస్థితిని మార్చాలని సంకల్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు, రేవంత్ సర్కార్ ఏర్పడిన వెంట నే మాట నిలబెట్టి.. ఖమ్మం రైతుల శతా బ్దాల కలను సాకారం చేస్తూ మంచు కొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ రూపకల్పన నుండి పూర్తి స్థాయిలో అమలు వరకు స్వయంగా పర్యవేక్షిం చారు. ఇప్పుడు ట్రయల్ రన్ విజయ వంతం కావడం తో.. మండల ప్రజలు అంతా ఆనందో త్సాహాలతో మోగి పోతోంది. రఘునా థపాలెం.. భూములు చాలా కాస్ట్, కానీ సాగునీర దరిద్రం ఖమ్మం నగరానికి సమీపంలో ఉండే ఈ మండలం.. రియల్ ఎస్టేట్ బూమ్ వల్ల భూముల ధరల పరంగా అత్యంత విలువైన ప్రాంతం.

- మరి ప్రభుత్వ సొమ్ము ఎవరి పాలు....?
- నాణ్యతకు తిలోదకాలు
- బీటీ రోడ్డు పేర ప్రభుత్వ సొమ్ము నిలువు దోపిడి
- కోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరు అవుతుందా...!
- లక్షల రూపాయల విలువగల మట్టి ఎక్కడ..?
- లోపించిన అధికారుల పర్యవేక్షణ

# రాజుల సొమ్ము.. రాళ్లపాలు

**అశ్వాపురం, ప్రభాతవార్త**

అశ్వాపురం మండల కేంద్రంలో మణుగూరు కొత్తగూడెం ప్రధాన రహదారిపై ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణం ఇప్పుడు అతిపెద్ద అక్రమాలకు కేంద్రంగా మారిందన్న ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి.రాజుల సొమ్ము రాళ్ళ పాలు అన్నట్లు ప్రభుత్వ సొమ్ము ఎవరిపాలయింది అనే చర్చ జోరుగా నడుస్తుంది.కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకునేందుకు రోడ్డు పనులను అడ్డంగా

2వ పేజీలో...









2వ పేజీలో...

# మున్సిపల్ ఎన్నికలపై.. టిఆర్ఎస్ గురి !!

- ఖమ్మం జిల్లాలో ముఖ్య నేతలకు బాధ్యతలు
- మధిర ను ..నామా..కు అప్పగించిన అధినేత కేసిఆర్ !!
- సి పి ఎం తో కలిసి బరిలోకి దిగనున్న టిఆర్ఎస్?
- వ్యూహాత్మక ఎత్తుగడలతో గులాబీ దళం అడుగులు

**మధిర, ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా త్వరలో నిర్వహించ బోతున్న మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ వ్యూహాత్మక అడుగులను వేస్తుంది. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీల ఎన్నికల గుర్తులు లేకుండానే పరోక్ష పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఊహించని రీతిలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సర్పంచులు గా గెలుపొందడం పై సంతృప్తిగా ఉన్న టిఆర్ఎస్ అధిష్టానం ప్రజల్లో పార్టీ పట్ల సానుకూల వైఖరిని పరిగణలోకి తీసుకుంది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు మున్సిపల్ ఎన్నికలకు టిఆర్ఎస్ పార్టీ గట్టి పోటీని ఇచ్చే దిశగా అడుగులు వేయడం ఎందుకు అనుగుణంగా పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానిర్దేశం చేయడంతో ముఖ్య నాయకులుగా ఉన్న మాజీ మంత్రులు హరీష్ రావు

## రఘునాథపాలెం వరదాయిని.. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్!

### (మొదటి పేజీ తరువాయి..)

ఎకరానికి రూ. 50 లక్షల నుంచి కోటి వరకూ ధర,మట్టి సారవంతం.. ఉద్యాన పంటలకు అద్భుత అనుకూలం కానీ.. సాగునీరు లేకపోవడం రైతుల పెద్ద శాపంగా మారింది.గిరిజన గ్రామాల్లో రైతులు బోరుబావులపై ప్రధాన ఆధారం వలన ముఖ్యం మైన సీజన్ పంటలు వదిలి కేవలం పప్పుధాన్యాలు, పండ్ల తోటలపై ఆధారపడిన జీవిస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ!! సంకల్పాన్ని కార్యరూపంలో పెట్టిన తుమ్మఎన్నికల ప్రచారంలో రైతులు ఎదో ఒకరోజు సాగునీరు వస్తుందా? అని ఆశలతో ఎదురు చూశారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తుమ్మల.."నీళ్లను మీ తోటల వరకూ తీసుకొస్తా"అని హామీ ఇచ్చారు.సర్కార్ వచ్చాక మంత్రి పదవి స్వీకరించగానే మొదటి ప్రాధాన్యం రఘునాథపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ కే ఇచ్చారు.కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో నిలబడి ప్రాజెక్ట్ ప్లాన్ చేశారు.ఇది రాజకీయ హామీ కాదు.. తుమ్మల అభిమానులు "ఇది తుమ్మల వ్యక్తిగత ప్రతిజ్ఞ"ప్రాజెక్ట్ రూపకల్ప!!న ఇంజినీరింగ్ అద్భుతంసాగర్ మేజర్ కెనాల్ పై 'వెంకటాయపాలెం డీప్ కట్'ఇక్కడే ప్రధాన పంప్ హౌస్ నిర్మించారు.38 క్యూసెక్కుల నీటిని లిఫ్ట్ చేసే అత్యాధునిక పంపులు అమర్చారు.9 కిమీ మేర 35 కిమీ పైప్‌లైన్ల నడుమ సాగర జలాలనులిఫ్ట్ చేసిన నీటిని నేరుగామంచుకొండ దేవరబోడు గుట్ట పై నిర్మించిన డెలివరీ సిస్టర్న్ లోకి పంపించేలా ప్రణాళిక చేశారు.అక్కడినుంచి..36 చెరువులకు గ్రావిటీ ద్వారా సహజసిద్ధంగా నీరు చేరేలా నెట్‌వర్క్ వేసారు.6 సెగ్మెంట్‌లు - 36 చెరువులు - ఒకే జలాఘాతంఈ సెగ్మెంట్ విధానం వల్ల నీటి పంపిణీ సమానంగా జరుగుతుంది.ఏ గ్రామం వెనుకబడకుండా అన్నిచోట్లకూ సాగునీరు చేరుతుంది.తుమ్మల నిఘా!!రోజూ క్షేత్రస్థాయిలో పరిశీలఇతర ప్రాజెక్టుల మాదిరిగా పత్రాలపై సంతకాలు చేసి పక్కకు కాలేదు తుమ్మల.ప్రతి వారం.. కొన్నిసార్లు రోజుకు రెండుసార్లు కూడా పంప్ హౌస్ పనులు, పైప్‌లైన్ అమరిక,డెలివరీ సిస్టర్న్ నిర్మాణం, చెరువుల కనెక్టివిటీ అన్నింటినీ స్వయంగా పరిశీలించారు.ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో సమన్వయం చేస్తూ పనుల వేగం పెంచారు.అందుకే ప్రాజెక్ట్ ఏడాది కాదు.. కొద్దికాలంలోనే పూర్తి అయింది.ట్రయల్ రన్ విజయం!! రైతుల్లో ఉత్సాహోత్సాహాలు కొద్దిరోజుల క్రితం నిర్వహించిన ట్రయల్ రన్ లోనే కృష్ణమ్మ పరవళ్లు తొక్కింది.సిస్టర్న్ వరకూ వచ్చిన నీరు.. కొన్ని చెరువుల్లోకి విడుదల చేసిన వెంటనే రైతులు మట్టి పూసుకుని ఆనందోత్సవాలు నడుమ కేరింతలతో సందడి చేశారు.దశాబ్దాల దాహం తీరబోతోందికదా! భూగర్భజలాలకు బంగారు దచెరువులు నిండటంతో పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.ఇది కేవలం సాగునీరు కాదు..భూమికి మరో ప్రాణం.కొన్ని సంవత్సరాల్లో బోరుబావులు స్థిర నీటితో నిండతాయి.తోటల పంటలకు సమృద్ధిగ నీరు అందుతుందని,నీటి కొరత అన్న మాటలకు తావు లేదని ఆనంద వ్యక్తం చేశారు.మత్స్యకారులకు కొత్త ఉపాధి అవకాశాలుచెరువుల్లో నీరు నిలవడం వల్ల చేపల సంభవం పెరుగుతుంది.మత్స్యకారులకు కొత్త ఉపాధి పెరుగుతుంది దీనితో గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది.చెరువుల్లో నిండే నీరు కేవలం వ్యవసాయానికే కాదు..కులవృత్తుల పునర్జీవానికి కూడా శుభసూచకం.గిరిజన గ్రామాలకు ఆశాజ్యోతిమంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ఆయకట్టు ప్రాంతంలో గిరిజనులు అధిక సంఖ్యలో ఉన్నారు.సాగునీరు అందితే..వారి భూములు పచ్చగా మారతాయివ్యవసాయం మళ్లీ ప్రధాన వృత్తిగా అవుతుంది గ్రామాల ఆర్థిక దశ పూర్తిగా మారిపోతుందిఅందుకే గిరిజన గ్రామాల్లో తుమ్మలకు అంకితం అనే భావనలు వినిపిస్తున్నాయి."నీళ్ళు తెచ్చిన నాయకుడు.. మా తుమ్మలాయనే"రైతుల స్పంద!!న"మా తలరాత రాసిన తుమ్మలే!"దశాబ్దాలుగా నీటిలేక మా భూములు ఎండిపోయాయి.. ఇప్పుడు మళ్లీ పచ్చదనాన్ని చూడబోతున్నాం"ఇవి రాజకీయాలు కాదు.. మా జీవితాల నగ్నసత్యాలు "రేవంత్ గారు-తుమ్మల గారు ఇద్దరూ కలిసి భగీరథుల్లా పని చేశారు"అంటూ రైతులు సంతుష్టి వ్యక్తం చేస్తున్నారు.మంచుకొండ ప్రాజెక్ట్ !! రఘునాథపాలెంకే కాదు.. మొత్తం ఖమ్మంకి దిశ నిర్దేశంఈ ప్రాజెక్ట్ విజయవంతం కావడంతో మరో పలు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది.రేఖల తీరును మార్చే వ్యవసాయ విధానాలు.. నీటి రీడిస్ట్రిబ్యూషన్.. గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఈ ప్రాంత భూములు అన్ని సస్యశ్యామలం చేయాలని కరువును పూర్తిగా పారద్రోలాలని తుమ్మల ఆధ్వర్యంలో ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం.

## ముస్సిపల్ ఎన్నికలపై టిఆర్ఎస్ గురి !!

### (మొదటి పేజీ తరువాయి..)

కేటీఆర్ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నియోజకవర్గం నియోజకవర్గాల ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించడం తెలిసింది. ఇదిలా ఉండగా తొలి నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీకి శాసనసభ ఎన్నికల్లో సానుకూలంగా లేకపోవడం ఆ తర్వాత రాజకీయ పరిణామాలతో టిఆర్ఎస్ పార్టీ బలాన్ని పెంచుకోవడం జరుగుతూ వస్తున్న పరిస్థితి. ఇందుకు భిన్నంగా రాజకీయ పునరేకికరణ పరిస్థితులు కూడా ఆ పార్టీకి కలిసి రాకపోవడం తెలిసిందే. కాగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తున్న రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎలక్షన్స్ రాజకీయంగా గులాబీ పార్టీకి బలనిరూపణకు ప్రజల్లో తా మున్నామన్న సంకేతాన్ని పటిష్టపరుచుకునేందుకు తప్పని పరిస్థితిలో ప్రజల్లో కి వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ప్రధానంగా మంత్రులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రోటోకాల్ కలిగిన నేతలు ఉన్న ప్రాంతాల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా అడుగులేయాలని నిర్ణయించుకోవడం గమనార్హం. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న మధిర యదులాపురం వైరా సత్తుపల్లి మున్సిపాలిటీలపై దృష్టి సారించింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర మున్సిపాలిటీ పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోనే కొనసాగింది. నాలుగవసారి మధిరకు ప్రాతినిధ్యం వహిస్తున్న భట్టి విక్రమార్క ప్రస్తుత డిప్యూటీ సీఎం హోదాలో మధిర మున్సిపాలిటీ ఎన్నికలపై ప్రత్యేకంగా దృష్టి సారించడం గెలుపు లక్ష్యంగా అభివృద్ధికి నిధులను కేటాయిస్తుండడం వార్డుల వారిగా అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రత్యేక కమిటీలను వేసి భవిష్యత్తు మధిర అభివృద్ధి ద్వారానే ఈ ప్రాంతానికి గుర్తింపు లభిస్తుందన్న లక్ష్యంతో మోడల్ నియోజకవర్గంగా నిలిపేందుకు కృషి చేస్తున్నారు. అధికార హోదాతో పాటు ఈ ప్రాంతానికి నిధులు కేటాయింపు చేసేందుకు ఆర్థిక శాఖను కూడా తన వద్ద ఉంచుకున్న క్రమంలో మధిర భవిష్యత్తు అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందన్న సంకేతాలను ఇప్పటికే ప్రజల్లోకి చెప్పకనే చెబుతూ కాంగ్రెస్ శ్రేణులు అడుగులు వేస్తున్న పరిస్థితి.

**వ్యూహంలో భాగంగానే నామాకు బాధ్యతలు..**

శాసనసభ ఎన్నికలకు ముందు నియోజకవర్గ బాధ్యతలను చేపట్టాలని అధినేత కేసీఆర్ ఇచ్చిన ఆదేశాలను స్థానిక ఇంచార్జ లింగాల కమల్రాజు అసంతృప్తిని వ్యక్తం చేసి మంత్రిగా ఉన్న పువ్వాడకు అప్పగించాలని కోరిన సంగతి తెలిసిందే. ఆనాటి పరిస్థితులకు భిన్నంగా పడిన అడుగులు అన్ని అంశాల్లో ఆ పార్టీకి నష్టం జరిగేందుకు ప్రత్యక్షంగా పరోక్షంగా దోహదపడడం తెలిసిందే. అయితే పార్టీ ఓటమి తర్వాత కూడా నియోజకవర్గానికి లింగాల కమల్ రాజును ఇన్చార్జిగా కొనసాగిస్తుండటంపై తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శిస్తున్న పార్టీ మండల కమిటీ ముఖ్య నాయకులు గ్రూపులుగా విడిపోవడం పార్టీ కార్యకలాపాలకు కేవలం కమల్రాజు వర్గమే పనిచేస్తుండడం జరుగుతూ వస్తుంది . కాగా ప్రస్తుతం ఎన్నికలవేళ ఎడ ముఖం పెడముఖంగా ఉన్న పార్టీ శ్రేణుల మధ్య సమన్వయంతో పాటు అభ్యర్థుల ఎంపికతో పాటు ప్రధాన అంశం ఆర్థిక వేసులుబాటు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్థిక శక్తిగా ఉన్న నాయకుల కు బాధ్యతలు తెలిసిన పరిస్థితి అనివార్యంగా మారింది. దీంతో పాటు మధిర నియోజకవర్గానికి బాధ్యతలు వహించేందుకు భిన్నమైన రీతిలో ఎవరు ముందుకు రాని పరిస్థితితో ప్రత్యేకించి అధినేత కెసిఆర్ మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావుకు మున్సిపాలిటీల బాధ్యతలను అప్పగించడం తో సుముఖంగా లేకపోయినప్పటికీ నామ అనివార్యంగా మధిరకు ఇన్చార్జిగా వ్యవహరించనున్నారు. నామ రాకతో నిరుత్సాహంగా ఉట్నిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లోకొంత ఊపిరి పోసినట్లయింది. ఇప్పటివరకు మున్సిపాలిటీలో అభ్యర్థుల ఖరారు అంశంపై ప్రధానంగా ఆర్థికమైన అంశం లోటుగా మారడం తో ఏకపక్షంగా కాంగ్రెస్కు సానుకూలంగా మారుతున్నాయి అన్న పరిస్థితి నుండి ఎన్నికలు పోటాపోటీగా రసవత్తరంగా సాగుతాయి అన్న సంకేతాలను ఇచ్చే దిశగా నామ కు ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వడం ద్వారా రాజకీయ పరిస్థితులు మారాయని చెప్పవచ్చు. దీనికి తోడు వామపక్ష పార్టీ సిపిఎం మిత్రత్వాన్ని కొనసాగిస్తుండడంతో మునిసిపోల్స్ ఎన్నికల ప్రచారం కూడా వాడి వేడిగా సాగనున్నదని చెప్పవచ్చు.

## రాజుల సొమ్ము రాళ్ళ పాలు

### (మొదటి పేజీ తరువాయి..)

ఉపయోగించుకుంటున్నారని స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు.అశ్వాపురంలోని మణుగూరు టు కొత్తగూడెం వెళ్ళు రహదారిని మండల కేంద్రం అభివృద్ధి కొరకు రోడ్డు విస్తరణ చేసి సెంటర్లో డివైడర్లు ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి, ప్రధాన రహదారికి రెండు పక్కల డ్రైనేజీ నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయలు మంజూరు అయినవి. సదరు పనులు దక్కించుకున్న గుత్తేదారు చేసిన చేస్తున్న నిర్మాణాలను బట్టి ఇన్ని కోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ముందుగా టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ ప్రధాన రహదారికి ఇరుపక్కల డ్రైనేజీ నిర్మాణం చేపట్టాడు. ఈ మేరకు డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టి పూర్తి చేసినాడు. ఈ శాఖ కు సంబంధించిన పనులను సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణలో జరగాలి. కానీ ఆ అధికారుల పర్యవేక్షణ లోపం తోటి ఇష్టానుసారంగా నిర్మాణ పనులు చేపట్టారు. సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తే ప్రధాన రహదారి మీద ఉన్న వర్షపు నీరుగాని గ్రామంలో అంతర్గత డ్రైనేజీల ద్వారా వచ్చే నీరుగాని ప్రధాన డ్రైనేజీ ద్వారా బయటకు వెళ్లాలి. కానీ నిర్మించబోయే రహదారికి నిర్మించిన డ్రైనేజీకి సరైన లెవల్ లేకుండా డ్రైనేజీని ప్రధాన రహదారి కంటే అడుగున నుంచి రెండు అడుగుల ఎత్తులో నిర్మించారు. ఈ నిర్మాణం జరిగి కూడా దాదాపు సంవత్సరం దాటింది. కొంతమంది పుర ప్రముఖులు నిర్మాణం ఈ విధంగా ఉంది నీళ్లు ఎలా డ్రైనేజీ ద్వారా బయటికి వెళ్తాయి అనే ప్రశ్న వేయగా రోడ్డును కూడా ఎత్తు లేపుతాము ఆ లెవల్ గానే డ్రైనేజీ నిర్మించాము అనే మాట ఆ రోజు ఇచ్చారు. కానీ ఈరోజు బీటీ రోడ్డు నిర్మిస్తున్న తీరు బిటి రోడ్డు కంటే డ్రైనేజీ ఎత్తుగా ఉండటంతో డ్రైనేజీలోకి ఆ వాటర్ వెళ్తాయా లేకపోతే ప్రధాన రహదారి నీటి గుంట గా మారనుందా, కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న ఈ పనులు బూడిదలో పోసిన పన్నీరు అవుతుందా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆది నుంచి ఇప్పటిదాకా చేస్తున్న ప్రతి పని లో కూడా నిరక్ష్యపు నీలిజాడలే కనిపిస్తున్నాయి. డ్రైనేజీ నిర్మాణం పూర్తయిన తర్వాత సెంటర్ లైటింగ్ కోసం ఏర్పాటు చేసిన డివైడర్లు వెనువెంటనే రోడ్డు విస్తరణ పనులు చేయక, దాదాపు సంవత్సరం పాటు నిలిపివేయడంతో, విస్తరణ కోసం రోడ్డును తవ్వి వదిలేయడంతో, రోడ్డంతా గోతులు బడి వాహనాల రద్దీతో నిర్మించిన డివైడర్లు కూడా ధ్వంసమైన సందర్భం. అదే సమయంలో డ్రైనేజీ నిర్మాణం అప్పుడు డివైడర్ల నిర్మాణం అప్పుడు తవ్వీన లక్షల రూపాయల విలువ గల గ్రావెల్ ఎటు తరలించబడినది, ఈ తరలింపులో బాధ్యత వహించాల్సింది ఎవరు, ఇదంతా అక్రమంగా బీటీ రోడ్డు పేరు చెప్పి దోచుకున్నారు, అలాగే డ్రైనేజీ లెవల్ కి బీటీ రోడ్డును నిర్మిస్తామని చెప్పి ఈరోజు లో లెవెల్ గా బీటీ రోడ్డు నిర్మించడంతో మళ్లీ ప్రధాన రహదారిపై నీళ్లు నిలిచి ఆ రహదారి ధ్వంసానికి కారణం కాదా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. డ్రైనేజీ నిర్మాణం అప్పుడు డ్రైనేజీ కింద మిషన్ భగీరథ పైపు ఉందనే సాకు చూపి రోడ్డును ఆ లెవల్లో నిర్మిస్తామని చెప్పి ఈరోజు కనీస పర్యవేక్షణ లేకుండా నియమ నిబంధనలను తుంగలో తొక్కి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు అనేది గ్రామ ప్రజల అభిప్రాయం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి నిర్మాణం అప్పుడు పోయిన గ్రావెల్ ఎటు పోయినది, ఎవరి జేబులు నిండినాయి, ఈరోజు నిర్మిస్తున్న రోడ్డు నిలిచేదేనా అనే విధంగా విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకుని భవిష్యత్తులో ప్రమాదం సంభవించకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.తవ్వీన మట్టి ఎటు పోయింది, చేసిన నిర్మాణం నాణ్యతగా ఉందా, ఇప్పుడు నిర్మిస్తున్న బీటీ రోడ్డు ధ్వంసం కాకుండా ఉంటుందా, చేసినా చేస్తున్న నిర్మాణాలు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా అన్న విషయంపై రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులు విజిలెన్స్ అధికారులు పర్యవేక్షణ నిర్వహించి కోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరు కాకుండా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి...

కొత్తగూడెం, జనవరి 12 ప్రభాతవార్త:

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం పిమ్మట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిపూట వీధుల్లో జూపెడ ప్రభుత్వ వైద్య సిబ్బంది.

**పర్యవేక్షించాల్సిన అధికారే వైద్యులతో పయనం.!**

**చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు స్థానిక ఆర్ఎంపితో పిచ్చి రాతలు...**

**జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు...**

*తిరుమలాయపాలెం, జనవరి 12(ప్రభాత వార్త)*

ప్రజలకు సాధారణ చికిత్స లు స్థానికంగానే అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖానాలను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసి, ప్రభుత్వ వైద్యాన్ని అందిస్తుంది.వీటి ద్వారా ప్రజలకు దూర భారం, ఆర్థిక భారం తగ్గించడంతో పాటు ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందిద్దామనే ఉద్దేశంతో ఈపల్లె దవఖానాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. కానీ వైద్య సిబ్బంది నిరక్ష య్ వైఖరితో ప్రజలకు పల్లె దవఖానాలపై నమ్మకం పోతుంది. వైద్యులు, సిబ్బంది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పనిచేయాలి. కానీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం 11తరువాత విధులకు రావడం, సాయంత్రం 3 గంటలకే తరచూ తాళం వేస్తూ ఇంటి బాట పట్టడం అలవాటుగా మారింది. తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు, బచ్చోడు, జూపెడ, కాకరవాయి గ్రామాలలోని ప్రభుత్వ పల్లె దవఖానలో పనిచేసే కొందరు ప్రభుత్వ వైద్య సిబ్బంది, తరచ ా వారి విధులను నిరక్ష ్యంగా నిర్వహిస్తున్నారు. ఇప్పటికే అనేకసార్లు అనేక పత్రికలలో వారి సమయపాలనపై,దావఖాన అభివృద్ధి నిధుల అవకతవకలపై, కొన్ని పరీక్షల కిట్లపై అనేక కథనాలు వచ్చినప్పటికీ, పై అధికారుల పర్యవేక్షణ లేక వారిలో ఏమాత్రం మార్పు కనిపించడం లేదు! అదే విధంగా ఇష్టానుసారంగా ఒంటిపూట విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం జూపెడ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (పల్లె దవఖాన) ఆశ వర్కర్ తో పాటు ఏఎన్ఎం లు వైద్యులు మరియు పర్య వేక్షి ంచాల్సిన అధికారులతో పాటు మొత్తం సిబ్బంది రెండున్నర గంటలకే దావఖానకు తాళం వేసి ఇంటి బాట పట్టారు. ఫైగా చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు స్థానికంగా ఉండే ఆర్.ఎం.పి వైద్యుడితో సోషల్ మీడియాలో పిచ్చి రాతలు రాపిస్తూ అధికారులను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేశారు. పల్లె దవాఖానాలు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు కీలకం, కానీ వాటిని సమర్థవంతంగా నిర్వహించడానికి సిబ్బంది చేసే నిరక్ష ్యంతో ప్రజలు బలవుతున్నారు. పై అధికారుల పర్యవేక్షణ లేక అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స అందక ఎంతో మంది ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ప్రజలకు వైద్య పరంగా ఇలాంటి పరిస్థితులు రాకూడదనే అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖానాలకు శ్రీకారం చుట్టింది. కానీ వైద్య సిబ్బంది, సక్రమంగా వారి విధులు నిర్వహించకపోవడంతో ప్రజలకు వైద్య సేవలు అందని ద్రాక్షగానే మారాయి.ఇప్పటికే మండలంలో అన్ని చోట్ల వైద్య సేవలను ప్రజలకు సక్రమంగా అందడం లేదనే ఆరోపణలు ఉన్నాయి, అసలు వైద్యులు సరైన సమయానికి అందుబాటులో లేక పోవడం, మూసిన తలుపులు తెరవడంతో పల్లె ప్రజలు చిన్నపాటి జ్వరం, అస్వస్థతలకు ఆర్.ఎం.పి వద్దకు వెళ్ళి జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడుతో ందని, అయినా సరైన వైద్యం అందక ఒళ్ళు ఇల్లు రెండు గుళ్ళు అవుతున్నాయని,అనారోగ్య బారిన పడిన ప్రజలు ప్రాణాలు పోగొట్టుకు ంటున్నరని ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులతో పాటు కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి పల్లె దావకానాలపై దృష్టి సాధించి, విధుల పట్ల నిరక్ష ్యం వహిస్తున్న వైద్య అధికారులపై చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా తిరుమలాయపాలెం మండలంలోని నిరక్ష ్యంగా విధులు నిర్వహిస్తున్న సుబ్లేడు, బచ్చోడు, జూపెడ, కాకరవాయి పల్లె దవఖానాలను పర్యవేక్షి ంచాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

**వివరణ:** ఈ విషయంపై సుబ్లేడు ప్రాథమిక వైద్య అధికారిని డాక్టర్ వసుంధర ను వివరణ అడుగుదామని చరవాణిలో ప్రయత్నించగా ఆమె అందుబాటులోకి రాలేదు.




## గొల్లగూడెంలో పశువైద్య శిబిరం

*తల్లాడ, జనవరి 12, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో గోపాల మిత్ర పశు వైద్యశిబిరాన్ని గొల్లగూడెం సర్పంచ్ కోడూరి ఉమాదేవి వీర కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎండి. అనాస్ ఆధ్వర్యంలో సూడు కట్టని, ఎదకురాని గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు జి.రమేష్, బాబూరావు, సత్యనారాయణ, డి. వెంకటేశ్వర్లు, టి. వెంకటేశ్వర్లు, లక్ష్మణరావు, గోపాలమిత్ర సూపర్వైజర్ శివ కృష్ణ పాల్గొన్నారు.



## హెల్త్ సూపర్వైజర్ పదోన్నతిపై బదిలి

*తల్లాడ, జనవరి 12, ప్రభాతవార్త*

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏడు సంవత్సరాల నుండి సూపర్వైజర్గా విధులు నిర్వహిస్తున్న కొత్తా పెద్ద పుల్లయ్య కొణిజర్ల మండలం పెద్దగోపతి ఆరోగ్య కేంద్రానికి హెచ్ఈఓగా పదోన్నతిపై బదిలీ అయ్యారు. గత 20 సంవత్సరాల నుండి తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తించారు. 12 సంవత్సరాల పాటు హెల్త్ అసిస్టెంట్గా పనిచేసి బదిలీ కాగా, పదోన్నతిపై సూపర్వైజర్గా గత 5 సంవత్సరాల క్రితం తల్లాడకు రాగా పదోన్నతుల్లో భాగంగా పుల్లయ్యకు హెచ్ఈఓగా పదోన్నతి దక్కింది. విధి నిర్వహణలో ఇటు రోగులు, అటు సిబ్బందితో సమన్వయంతో పనిచేసే వారు. కొన్ని సందర్భాల్లో ముక్కుసూటిగా వ్యవహరించారు. దాదాపు వైద్యశాఖలో 20 సంవత్సరాల పాటు పనిచేసి, గుర్తింపు తెచ్చుకున్న పుల్లయ్య పదోన్నతిపై వెళ్ళారు. ఆయన ఎక్కడ విధులు నిర్వర్తించినా హుందాగానే వ్యవహరిస్తారనే పేరుంది. రెండు సార్లు జిల్లా కలెక్టర్ నుంచి, రెండు సార్లు డిఎం అండ్ హెచ్ఓ నుండి అవార్డులు దక్కించుకున్నారు.






## నాగిలిగొండలో దారుణం...

**గేదలు మేసే దగ్గర ఇరువురు ఘర్షణ...**

**పదహారేళ్లు బాలుడు సుమంత్ కత్తితో దాడి ...**

**దాడిలో గాయపడిన మాజీ సర్పంచ్ కొడుకు చాట్ల జాషువా**

**పరారీలో ఉన్న నిందితుడు తోటపల్లి సుమంత్ ...**

**గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు ...**

**పోలీసుల అదుపులో నిందితుడు సుమంత్ తండ్రి అర్జున్ ...**

*చింతకాని ప్రభాత వార్త*

జనవరి 12 చినికి చినికి గాలి తుఫాను అయినా చందంగా ఇంటి పక్కన ఉన్న పేరడలో గేదెలు మేసే దగ్గర ఇరువురు ఘర్షణ పడి.. చివరకు కత్తితో



దాడి చేసుకునే దారుణస్థితి నెలకొన్న సంఘటన మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది ..స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామానికి చెందిన తోటపల్లి అర్జున్ కు సంబంధించిన గేదలు ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చాట్ల యేసుకు చెందిన పెరడ ,(దొడ్డిలో) గడ్డిజాడు లో అర్జున్ కు చెందిన గేదలు మేస్తున్నాయన్నారు దీనిలో చాట్ల యేసు అర్జున్ గేదలను బయటకు వెళ్లగొట్టే క్రమం లో తోటపల్లి అర్జున్ !!చాట్ల యేసు ఇరువురు మధ్య గత ఆదివారం రాత్రి ఘర్షణ చోటు చేసుకోవడంతో ఈ క్రమంలో చుట్టుపక్కల వారు వచ్చి ఇరువురిని గద్దించి నచ్చజెప్పి వెళ్లరని వారు తెలిపారు రాత్రి జరిగిన ఘర్షణనను దృష్టిలో పెట్టుకున్న తోటపల్లి అర్జున్ కొడుకు పదారేళ్ల బాలుడు సోమవారం మధ్యాహ్నం సమయంలో చాట్ల ఏసు కుమారుడు చాట్ల జాషువా తన ఇంటిదగ్గర ఉన్న సమయం లో సుమంత్ తన వెంట తీసుకొని వచ్చిన కత్తితో ఉన్నపలంగా దాడి చేసి పారిపోయినాడని వారు తెలిపారు దీంతో జాషువా రక్తపు మడుగులో పడి పోవడంతో చుట్టుపక్కల వారు హుటా హుటిన జాషువా లో ఖమ్మం ప్రైవేట్ హాస్పటల్ కు తీసుకెళ్లారు ఇట్టి సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దాడి ఘటనపై విచారించి నిందితుడు తండ్రి తోటపల్లి అర్జున్ అదుపులో తీసుకొన్నారు నిందితుడు సుమంత్ పరారీలో ఉండటంతో పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు పరారి లో ఉన్న సుమంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## నిషేధిత గంజాయి పట్టివేత

*భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :*

ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ గణేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కే తిరుపతి ల ఆదేశాల మేరకు ఎస్సై సిహెచ్ శ్రీహరి రావు, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది భద్రాచలం ఆర్టిఓ ఆఫీస్ ఎదురుగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నలుగురు వ్యక్తులు ఆటోలో అనుమానాస్పదంగా ఉండగా వారిని తనిఖీ చేయగా వారి వద్ద 11.300 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. వీరి వద్ద నుండి 4 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఒరిస్సా రాష్ట్రం కలిమెల ప్రాంతం నుండి భద్రాచలం నకు ఈ గంజాయిని తరలిస్తున్నట్టు విచారణలో తేలింది. మణుగూరు, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన నలుగురు వ్యక్తులు బాహ్యావరపు వరప్రసాద్, నల్లపు కళ్యాణ్,బోడ తరుణ్ తేజ, వాగే సాయి చరణ్ లను అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ కోసం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ తరలించడం జరిగిందని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీ లలో ఎస్సై శ్రీహరి రావు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎం ఏ. కరీం, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్,హరీష్, వీరబాబు, ఉపేందర్ పాల్గొన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించి ఎటువంటి సమాచారం కలిగిన టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కి తెలుపగలరని అసిస్టెంట్ కమిషనర్ జీ. గణేష్ తెలిపారు.



# ప్రజలకు ప్రభుత్వానికి వారధి వార్త దినపత్రిక

**- పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం**





**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** ప్రజలకు ప్రభుత్వానికి వారధి వార్తా దినపత్రిక అని పినపాక నియోజకవర్గం పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం వార్త దినపత్రిక క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలోనూ వార్తాపత్రిక ముందుంటుందని అలాగే లోపాలను ఎత్తిచూపి సరిదిద్దే విధంగా నిష్పక్షపాతగా వార్తలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వార్తల ద్వారా ప్రజాప్రతినిధులకు చేరవేసి వాటి పరిష్కారానికి వార్తా పాత్రికేయులు ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గొడపర్తి రాంబాబు, వనిపెంటి శ్రీను, చెంచలపు శ్రీను ,సురేష్ ,తదితరులు పాల్గొన్నారు,




## యువతకు వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**- గౌతమీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొండలరావు**




**చర్ల, జనవరి 12 ( ప్రభాతవార్త ) :**

భారతదేశ ఔన్నత్యాన్ని దశ దిశల చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద ప్రతి ఒక్క భారతీయుడు అందులో యువత ముఖ్యంగా ఆదర్శంగా తీసుకోవాలి గౌతమి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల కొండలరావు అన్నారు. సోమవారం వివేకానంద జయంతి సందర్భంగా వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యార్థి నిలయంలోని వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేశారు. ముందుగా వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ గొప్పతత్వవేత్తలు, ఆధ్యాత్మిక నాయకులలో ఒకరైన వివేకానందుని స్మరించుకోవడం ఆనందదాయకం అన్నారు. రామకృష్ణ పరమహంస శిష్యునిగా వేదాంత యోగతత్వ శాస్త్రములతో సమాజంపై అత్యంత ప్రభావం కలిగిన ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక నాయకుడు వివేకానందుడని పేర్కొన్నారు. దేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్ లలో యోగ వేద శాస్త్రములను తన ఉపన్యాసాలు, వాదనల ద్వారా పరిచయం చేసి భారతదేశ గొప్పతనాన్ని విదేశాలలో చాటిన మహనీయులన్నారు. ఆయన వాగ్దాటికి మంత్ర ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మారథం పట్టిన విషయాన్ని గుర్తు చేశారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగుపెట్టిన మొట్టమొదటి హిందూ సన్యాసి అయిన వివేకానందుడు చేసిన ప్రసంగాలు భారతదేశంతో పాటు ఇతర దేశాలను సైతం ఉర్రూతలూగించాయని పేర్కొన్నారు. రామకృష్ణ మఠాన్ని స్థాపించి యువతకు దిశా నిర్దేశం చేశారన్నారు. 39 సంవత్సరాల వయసులోనే వివేకానందుడు పరమపదించటం బాధాకరమన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా జనవరి 12వ తేదీన జాతీయ యువజన దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్బంగా గురుదేవ్ విద్యాలయంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఆకుల లిఖిల వివేకానందునిపై చేసిన అనర్గల ప్రసంగం ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా వమవాసీ విద్యార్ధి రవ్వా లక్ష్మణ్ వేసిన వివేకానందుని వేషదారణ ఆకట్టుకుంది. కార్యక్రమంలో వనవాసీ కళ్యాణ పరిషత్ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, సాగర్, భాణు, మీసాల శ్రీనివాస్, పెద్దాడ సాయి, విద్యార్దులు పాల్గొన్నారు.

## విద్యుత్తు రాయితీ లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం లేఖలు పంపిణీ

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** గృహలక్ష్మి పథకం కింద రాష్ట్ర



ప్రభుత్వం నుంచి ఉచితంగా విద్యుత్ పొందుతున్న లబ్ధిదారులకు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క పేరిట నూతన సంవత్సర, సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలుపుతున్న సందేశం లేఖలను విద్యుత్ శాఖ భద్రాచలం సిబ్బంది సోమవారం ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. వినియోగదారుడి పేరు, సర్వీస్ కనెక్షన్ నంబరుతో.. వ్యక్తిగతంగా ఈ లేఖలను ఇంటింటికీ తిరిగి అందజేశారు. వినియోగదా రులు, విద్యుత్ అధికారుల మధ్య అనుసంధానం ఏర్పడి.. భవిష్యత్తులో మరింత పారదర్శకంగా, వేగంగా సేవలు అందించడానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందని భద్రాచలం విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు.

## వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**- పట్టణ ఎస్ఐ శ్యాంప్రసాద్**



**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:** రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకుంటున్న పండ్ల, పూల చిరు వ్యాపారులు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులకు ఇబ్బందులు కలిగించకుండా నిబంధనల ప్రకారం తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాపారాలు కొనసాగించాలని పట్టణ ఎస్సై శ్యాంప్రసాద్ చిరు వ్యాపారులను ఆదేశించారు. సోమవారం పట్టణ సిఐ నాగరాజు ఆదేశానుసారం ఫారెస్ట్ ఆఫీసు ఎదురుగా ఉన్నటువంటి పండ్ల దుకాణాల యజమానులకు వర్కర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్యాంప్రసాద్ మాట్లాడుతూ పండ్లు పూలు కొనుగోలు చేసుకునే వినియోగదారులు తమ వాహనాలను రోడ్డుకు పక్కన నిలిపే విధంగా వ్యాపారులే సూచనలు చేయాలని అన్నారు. ఫుట్ పాత్ పై నడిచే పాదాచారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత తమపైనే ఉందని స్పష్టం చేశారు. భద్రాచలంలో అంతకంతకు ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో ఫుట్పాత్ వ్యాపారులు రోడ్లను ఆక్రమిస్తే వాహనదారులకు పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని అన్నారు. ఫుట్పాత్ వ్యాపారులు నిబంధనలు అతిక్రమించి రోడ్లమీదకు వచ్చి వ్యాపారాలు కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులకు ఫుట్పాత్ వ్యాపారులు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని వారి సూచనలను తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సూర్యం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రమణారెడ్డికి విశిష్ట సేవ రత్న పురస్కారం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య-సాంస్కృతిక-సామాజిక సేవా సంస్థ, తెలుగు కళా రత్నాల సాంస్కృతిక సేవా సంస్థ మరియు ఉషోదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పేదల సేవే లక్ష్యంగా నిస్వార్థంగా సమాజ సేవ చేస్తూ విశేష కృషి చేసిన పిలక వెంకట రమణారెడ్డిని విశిష్ట సేవ రత్న పురస్కారంతో ఘనంగా సత్కరించారు. దుమ్ముగూడెం మండలానికి చెందిన పిలక వెంకట రమణారెడ్డి గత అనేక సంవత్సరాలుగా సమాజంలోని నిరుపేదలు, అగ్నిప్రమాదాలు, వరదలు వంటి ప్రకృతి విపత్తుల బారిన పడిన బాధితులకు నిత్యావసర వస్తువులు, దుస్తులు, ఆహార సామగ్రి అందిస్తూ ఆదర్శప్రాయమైన సేవలు అందిస్తున్నారు. 2022లో వచ్చిన గోదావరి వరదల సమయంలో బాధిత కుటుంబాలకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేయడంతో పాటు, అగ్నిప్రమాద బాధితులకు బట్టలు, గృహోపకరణాలు, గ్యాస్ కనెక్షన్లు అందించి అండగా నిలిచారు. కరోనా మహమ్మారి విపత్కర పరిస్థితుల్లో పేదలు, నిరుపేదలు, అనాథుల అవసరాలను గుర్తించి బట్టల పంపిణీ చేపట్టడంతో పాటు, అనేక స్వచ్ఛంద సంస్థల సహకారంతో కరోనా బాధితులకు ఆహారం, మందులు, ఇతర అవసరాలను అందిస్తూ సమాజ సేవలో ముందంజలో నిలిచారు. మానవత్వమే మతంగా భావించి, సేవాభావంతో నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తున్న ఆయన సేవలు పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని వక్తలు ప్రశంసించారు. ఇలాంటి సేవలను గుర్తించి విశిష్ట సేవ రత్న పురస్కారం అందించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ అధినేత తాళ్లూరి పంచాక్షరయ్య, ఉషోదయ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ధనాశి ఉషారాణి, సీఈవో వెంకటరత్నం చేతుల మీదుగా పిలక వెంకట రమణారెడ్డికి పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తన సేవలను కొనసాగిస్తానని అన్నారు. తన సేవలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సేవా సంస్థల ప్రతినిధులు, సాహిత్య-సాంస్కృతిక రంగాల ప్రముఖులు పాల్గొని పిలక వెంకట రమణారెడ్డిని అభినందించారు.

# ఘనంగా శ్రీ స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలో సోమవారం స్వామి వివేకనంద జయంతి వేడుకలు దమయంతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణ బ్రేక్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం జనవరి12న భారతదేశంలో స్వామి వివేకానంద జయంతి ని జాతీయ యువజన దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటారని, దేశవ్యాప్తంగా పాఠశాలలు కళాశాలలో యువజన సంఘాలు ఆయన జీవితం బోధనలు స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తి సేవాభావం గా కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మారుతి కాలేజ్ ఛైర్మన్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ విద్యార్థులు మంచి గా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి పంచాక్షరయ్య బీజేపీ నాయకులు కుంజా ధర్మ వివిధ నాయకులు పాల్గొన్నారు.

# ఏ.. పోలీస్... ఏం చేస్తున్నారు..

- ఎమ్మార్వో, ఆర్డీవో ఎక్కడ..?
- రెవిన్యూ మంత్రి అంటే లెక్క లేదా...
- అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి పొంగిలేటి

చంద్రుగొండ ప్రభాతవార్త :







చంద్రుగొండ మండలంలో మంత్రి పర్యటనలో అధికారులు ఏర్పాట్లలో విఫలం అయినారు అనడానికి రెండు ఘటనలు చోటు చేసుకున్నాయి. చంద్రుగొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన కీసర కిరణ్ రెడ్డి తండ్రి కీసర సీతారామరెడ్డి ఈనెల రెండవ తారీఖున కాలం చేయగా సోమవారం దశ దిన కర్మ కార్యక్రమానికి సమీప బంధువైన రెవిన్యూ శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి కుటుంబ సమేతంగా చంద్రుగొండ రాగా పోలీస్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినారు సాయంత్రం 4 గంటల సమయంలో చంద్రుగొండ చేరుకుని మంత్రి సీతారామరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న క్రమంలో అభిమానులు కార్యకర్తలు మంత్రితో ఫోటో దిగే అందుకు కాస్త తోపులాటలు చోటు చేసుకోవడంతో మంత్రి అసహనంతో ఏ పోలీస్.. ఏం చేస్తున్నారు అనే రీతిలో హెచ్చరికలు జారీ చేయగా అక్కడే ఉన్న పోలీసులు కార్యకర్తలను ప్రక్కకు తొలగించడంతో నివాళులర్పించిన మంత్రి .... కిరణ్ రెడ్డి భుజాన్ని తట్టి అండగా నేను ఉన్న అంటూ ఇంట్లోకి వెళ్లి కుటుంబ సభ్యులతో చర్చించినారు ఈ క్రమంలో మండలంలోనికి మంత్రి వచ్చారు అన్న సమాచారం తెలుసుకున్న కొందరు బాధితులు తమ సమస్యను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకు రాగా సంబంధిత శాఖ అధికారులు కాకుండా రెవెన్యూ శాఖ అధికారులు సైతం కనపడకపోవడంతో పాటు అప్పటికే పోలీస్ శాఖ పై కాసింతంతా అసంతృప్తితో ఉన్న మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మండలనికి రెవెన్యూ మంత్రి వస్తున్నారు అ సమాచారం ఉన్రెవెన్యూ శాఖ అధికారులు రాకపోవడంతో. ఎమ్మార్వో, ఆర్డిఓ ఎక్కడ అంటూ.... ఆగ్రహంతో రెవిన్యూ మంత్రి అంటే లెక్క లేదా అనేలా... అసహనంతో వెంటనే కొత్తగూడెం లో జరిగే కార్యక్రమానికి ఎమ్మార్వో ఆర్డీవో హాజరు అవ్వాల.నేను తిరిగి వెళ్లే అంతవరకు నా వెంటనే ఉండాలి. అదే వీళ్ళకి పనిష్మెంట్ అంటూ ఆదేశాలు జారీ చేసి మంత్రికి మండపర్యటనలో అధికారులకు రెవెన్యూ మంత్రి అంటే నిజంగానే. లెక్క లేదా. అన్నట్లుగా అసంతృప్తితో మంత్రి ఎల్లిపోయేనా ... తీరును గుర్తించిన నాయకులు. ఏది ఏమైనా మంత్రికి ఏర్పాట్లలో అధికారులు విఫలం అయ్యారు అనటానికి ఉదాహరణ. కారెక్కిన పొంగిలేటి మళ్ళీ డోర్ తీసుకుని ఫుట్ బోర్డుపై నిలబడి వైరంగంగా మాట్లాడిన తీరును అక్కడున్న అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది ఇక నాయకులు అయితే ఈ ఘటనలు కల్లారా. చూడడంతో జీర్ణించుకోలేకపోతున్నారు.

# విజయవంతంగా విలాసోత్సవాలు సమాప్తి

- అధ్యయనోత్సవాలను విజయవంతంగా నిర్వహించాం
- అవతారాలలో స్థానికులను భాగస్వామ్యం చేశాం
- శ్రమించిన దేవస్థానం యంత్రాంగాన్ని అభినందిస్తున్నా
- రాబోయే ఉత్సవాలను ఇదేవిధంగా విజయవంతం చేద్దాం
- భద్రాద్రి దేవస్థానం ఈవో దామోదర్ రావు



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా విలాసోత్సవాలు ఘనంగా ముగిసాయి. సోమవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వశిష్ట మండపం ( 100 గదుల సత్రం ) నందు విలాసోత్సవ క్రతువు వైభవోపేతంగా సాగింది. క్రతువు అనంతరం దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ( ఈవో) కె. దామోదర్ రావు దేవస్థానం ఉద్యోగులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డిసెంబర్ 20వ తేదీ నుంచి మొదలైన అధ్యయనోత్సవాలను విజయవంతంగా నిర్వహించామని, పగల్ పత్తు ఉత్సవాలలో స్థానికులను సమన్వయం చేసుకొని స్వామివారి అవతారాల వేడుకలను దిగ్విజయంగా జరుపుకున్నామని, అదేవిధంగా రావత్తు ఉత్సవాలలో యధావిధిగా ప్రతి ఏడు మాదిరిగానే ఎవరికి కేటాయించిన భక్త బృందాలు స్వామివారి సేవలో పాల్గొని తరించారని అన్నారు.



కాగా ఈ 20 రోజులు శ్రమించి ఎటువంటి అవంతరాలకు చోటు ఇవ్వకుండా విజయవంతం చేసేందుకు భాగస్వామ్యం అయిన వైదిక సిబ్బందిని, దేవస్థాన అధికారులను,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇదేవిధంగా సమన్వయంతో పని చేసి శ్రీరామనవమి, మాడవీధుల విస్తరణ ఉత్సవాలను ఇదే ఉత్సాహంతో విజయవంతం చేయాలని అన్నారు. కలిసికట్టుగా ఉంటే సాధించలేనిది ఏమీ లేదని.. చిన్న చిన్న లోపాలను సవరించుకొని వైభవోపేతంగా స్వామి వారి కైంకర్యాలు నిర్వహించుకునేలా ప్రణాళికలను సైతం రూపొందించామని తెలిపారు.



# బిజెపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకొని స్థానిక కాలేజీ సెంటర్లోని ఆర్టీఓ కార్యాలయంలోని స్వామి వివేకానంద విగ్రహమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. జాతీయ యువజన దినోత్సవం కూడా అని అంటారని, భారత పౌరులను ఉద్దేశించి స్వామి వివేకానంద ఉపన్యాసంలో లేవండి మేల్కొనండి గమ్యం చేరే దాకా ఆగవద్దు అని అన్నారని తెలియజేశారు. వివేకానంద రచనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం కావాలని, దేశంలోని యువత మేల్కొని దేశ అభివృద్ధికి తోడ్పడాలని నాయకుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజాధర్మ,జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు,మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, ములిసెట్టి రామ్మోహన్, మండల ఉపాధ్యక్షులు షేర్ శ్రీనివాస్ రావు, ముత్యాల చంద్రశేఖర్, యువ మోర్చా జిల్లా నాయకులు ములిసెట్టి నిఖిల్, దళిత మోర్చా మండల అధ్యక్షులు వి క్రాంతి, గుమ్మడి వెంకటేశ్వరరావు, జీవ తదితరుల పాల్గొన్నారు.

# యువత వివేకానందుడి స్ఫూర్తిని కలిగి ఉండాలి: ఎస్సై షాహిన్

ఖమ్మం కల్చరల్ జనవరి 12 ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలోని జిల్లాగ్రంథాలయంలో మేరాయువ భారత్ ఖమ్మం జిల్లా మరియు ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతి పురస్కరించుకొని యువతీ యువకులకు వ్యాస రచన పోటీలు మరియు ర్యాలీ నిర్వహించారు . జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన జాతీయ యువజనోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం షీ టీమ్స్ ఎస్ఐ షాహిన పాల్గొని వివేకానందుడి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగం సంపాదించాలంటే కొన్ని సూత్రాలు ఉండాలని ఉద్యోగం రాకపోతే ప్రతి వ్యక్తికి ఏదో ఒక ప్రత్యేకమైన కల ఉంటుందని దాన్ని వెలికి తీసి దానిపై సాధన చేయాలన్నారు . పోక్సో వంటి కఠినమైన చట్టాల గురించి వివరించారు . యువతీ యువకులకు చట్టాల పట్ల అవగాహన కల్పించారు . అనంతరం వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు . మొదటి బహుమతి జి.దమ్లా నాయక్ , రెండవ బహుమతి పగడాల వెంకటేష్ , మూడవ బహుమతి ఆర్.పి కుంజన్ లు గెలుపొందారు . ఈ కార్యక్రమంలో మై భారత్ అకౌంట్ అండ్ ప్రోగ్రాం ఆఫీసర్ కమరతపు భాను చందర్ ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య జిల్లా యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కోడిరెక్క ఉమా శంకర్ , జాయింట్ సెక్రటరీ గోగుల చంద్ర శేఖర్ , లైబ్రరీ అధికారి బి.బాబు , వాలంటీర్స్ గోగులోత్ నరేందర్ , బరావత్ మోహన్ లాల్ , పి రవీందర్ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు .

# వాసవి క్లబ్ సారపాక గ్రేటర్ 2026 నూతన కార్యవర్గం ఎన్నిక

**సారపాక ప్రభాతవార్త :** 2026 సంవత్సరానికి గాను వాసవి క్లబ్ సారపాక గ్రేటర్ నూతన కార్యవర్గాన్ని క్లబ్ సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రేపాక సూర్యప్రకాష్, కార్యదర్శిగా బచ్చు సతీష్, కోశాధికారిగా కంచర్ల గౌతం కుమార్ ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. అదే విధంగా వాసవి క్లబ్ వనితా సారపాక నూతన కార్యవర్గంగా అధ్యక్షురాలిగా కొంజర్ల నిరోషా, కార్యదర్శిగా పాల్వాయి పావని, కోశాధికారిగా గుడిమెట్ల అనూష ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్పర్సన్ బండారు కృష్ణయ్యకు 1010 ఫారమ్స్‌ను అధికారికంగా సమర్పించారు. ఈ సమావేశంలో జోన్ చైర్పర్సన్ భూమా వెంకట చంద్రశేఖర్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్లు కేతేపల్లి ప్రవీణ్, గుంటుపల్లి జగదీష్, పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, కంచర్ల వీరభద్రరావు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్పర్సన్ బండారు కృష్ణయ్య మాట్లాడుతూ.. వాసవి క్లబ్ సారపాక ఈ సంవత్సరంలో చేపట్టవలసిన సేవా కార్యక్రమాల గురించి వివరించారు. విద్యా రంగంలో సహాయం, పేదలకు ఆర్థిక తోడ్పాటు, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, మహిళా సాధికారత కార్యక్రమాలు, సమాజ హితానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా సారపాక ప్రాంతంలో వాసవి క్లబ్ ఏర్పాటుకు విశేషంగా కృషి చేసిన కేతేపల్లి ప్రవీణ్‌ను ప్రశంసిస్తూ క్లబ్ సభ్యుల సమక్షంలో సన్మానం చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రేపాక సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. సారపాకలో వాసవి క్లబ్‌ను ఒక ఆదర్శ సేవా సంస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యదర్శి బచ్చు సతీష్ మాట్లాడుతూ.. సభ్యులందరి సహకారంతో క్లబ్ కార్యకలాపాలను మరింత విస్తరించి సమాజ సేవలో ముందుండాలని సంకల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వాసవి క్లబ్ సారపాక సేవా ప్రస్థానానికి మరింత బలం చేకూరిందని, రాబోయే రోజుల్లో విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు క్లబ్ సభ్యులు అభిప్రాయపడ్డారు.



# ఘనంగా శ్రీ స్వామి వివేకానంద జయంతి

**కొత్తగూడెం టౌన్, జనవరి 12 ప్రభాతవార్త:**

శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గణేష్ టెంపుల్ సెంటర్‌లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి ఈ రోజు పుష్పాంజలి ఘనంగా అర్పించారు. ఈ కార్యక్రమాన్ని వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్వామి వివేకానందుడు భారతదేశ మహత్తును, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానుభావుడని కొనియాడారు. వివేకానంద యూత్ అధ్యక్షులు, శ్రీనగర్ పంచాయతీ వార్డు మెంబర్ లయన్ లగడపాటి రమేష్ చంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉర్దూ ఘర్ మాజీ చైర్మెన్ అన్వర్ పాషా, జడల



అరుణ, జయ ప్రకాష్, సతీష్, ప్రవీణ్, ఉపేందర్, లక్ష్మణ్, యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ అధ్యక్షులు బాలు, వీరూ నాయక్, నాగభూషణం, గాంధీ, బాలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**- యువ న్యాయవాదుల దినోత్సవ వేడుకలు**

**కొత్తగూడెం లీగల్, జనవరి 12 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్, న్యాయవాది పరిషత్, కొత్తగూడెం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం కొత్తగూడెం బార్ అసోసియేషన్ హాల్లో స్వామి వివేకానంద జయంతి మరియు యువ న్యాయవాదుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్ మాట్లాడుతూ... స్వామి వివేకానంద భారతదేశ యువతకు ఆత్మవిశ్వాసం, ధైర్యం, దేశభక్తి నింపిన మహనీయుడని పేర్కొన్నారు. "లేచి నిలబడండి, మీ లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకండి" అనే వివేకానందుని సందేశం యువ న్యాయవాదులకు మార్గదర్శకమని అన్నారు. న్యాయవాదులు సమాజానికి న్యాయం అందించే బాధ్యత కలిగినవారుగా నిజాయితీ, నైతిక విలువలతో వృత్తిని కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జిలు ఎ. సుచరిత, బి. రవికుమార్, వి. వినయ్ కుమార్ , స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు లు పాల్గొని స్వామి వివేకానంద జీవిత ఆదర్శాలు యువతకు



స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ, స్వామి వివేకానంద బోధనలు నేటి యువ న్యాయవాదులకు దిశానిర్దేశం చేస్తున్నాయని, ధైర్యం, క్రమశిక్షణ, సేవాభావం కలిగి వృత్తిని కొనసాగించాలన్నారు. ఉపాధ్యక్షులు జి. గోపీకృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు కూడా ఈ సందర్భంగా మాట్లాడారు. న్యాయవాది పరిషత్ బాధ్యులు పిల్లి వేణు, వాసరావు, పాతూరి పాండురంగ విటల్, సీనియర్ న్యాయవాదులు, యువ న్యాయవాదులు తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యువ న్యాయవాదులకు స్వామి వివేకానంద జీవిత సందేశాలను గుర్తు చేస్తూ, వృత్తిలో నైతిక విలువలతో ముందుకు సాగేందుకు ప్రేరణనిచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

# ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**కొత్తగూడెం, జనవరి 12 ప్రభాతవార్త:**





యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్. సి., ఎస్. టి., బి. సి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం విషయంలో జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... జిల్లాలో 5 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కాగా, సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించడం జరిగిందని, టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. కొత్తగూడెం, పినపాక, దుమ్ముగూడెం లో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. అశ్వరావుపేట, ఇల్లందు పాఠశాలల పనులు కూడా త్వరితగతిన మొదలుపెట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ తుది ఓటర్ల జాబితా విడుదల

**కొత్తగూడెం టౌన్, జనవరి 12 ప్రభాతవార్త:**

తెలంగాణ మున్సిపల్ చట్టం 2019లోని సెక్షన్ 11, 12 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా కొత్తగూడెం నగరపాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను సోమవారం కమిషనర్ సుజాత ప్రచురించడం జరిగింది. ఈ తుది ఓటర్ల జాబితా నగరపాలక సంస్థ కొత్తగూడెం కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, ఆర్డిఓ కార్యాలయం, అదనపు కలెక్టర్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. కొత్తగూడెం నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 60 డివిజన్లకు



సంబంధించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం మహిళలు 70,314 మంది, పురుషులు 64,431 మంది, ఇతరులు 30 మంది కలిపి మొత్తం 1,34,775 మంది ఓటర్లు ఉన్నట్లు లెక్క తేల్చారు.




# విద్యుత్ వినియోగదారులకు ఉప ముఖ్యమంత్రి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు..

**- గృహ జ్యోతి, వ్యవసాయ లబ్ధిదారులకు అందజేత..**

**- భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ ఎస్ఈ మహేందర్ వెల్లడి**

**కొత్తగూడెం టౌన్, జనవరి 12 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక , విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను బలోపేతం చేసేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కామ్స్) ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా గృహ జ్యోతి లబ్ధిదారులకు, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షల సందేశ లేఖలను అందజేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ తెలిపారు. వినియోగదారుడి పేరు, సర్వీస్ కనెక్షన్ నెంబర్‌తో వ్యక్తిగతంగా అడ్రస్ చేసిన ఈ లేఖలను టిజిఎన్పీడీసీఎల్ అధికారులు స్వయంగా వినియోగదారుల గృహాలను సందర్శించి అందజేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మొత్తం 1,74,740 మంది గృహ జ్యోతి లబ్ధిదారులు, 58,578 మంది వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు నేరుగా లేఖలను అందచేస్తున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు, అధికారుల మధ్య సత్సంబంధాలను మెరుగుపరచడం, భవిష్యత్తులో మరింత పారదర్శకమైన, వేగవంతమైన సేవలను అందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఎస్ఈ వివరించారు. తమ పేరుతో నేరుగా ఉప ముఖ్యమంత్రి గారి నుండి శుభాకాంక్షల లేఖ అందడం పట్ల వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమ పట్ల చూపిస్తున్న ఈ ప్రత్యేక చొరవ, ప్రజల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని వారు పేర్కొంటున్నారు.

# ప్రతి అడుగు అభివృద్ధి వైపే

**- సిసి రోడ్లకు ఇరువైపులా మట్టితోలకం**

**- సర్పంచ్ ఉప సర్పంచ్**

**ఆళ్లపల్లి జనవరి 12 ప్రభాతవార్త:**

ప్రతి అడుగు అభివృద్ధి వైపే మా పయనం గ్రామ పంచాయతీ ఎన్నికలలో మమ్మలను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు అని సర్పంచ్ వాసం సుస్మిత ఉప సర్పంచ్ ఎస్ డి ఆరీఫ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆళ్లపల్లి పంచాయతీ లక్ష్మీ పురం గ్రామంలో ఏర్పాటుచేసిన సిసి రోడ్డుకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాసం శ్రీకాంత్ గ్రామ పెద్దమనిషి ఎట్టి రాంబాబు ఆధ్వర్యంలో ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇబ్బందులు పడకుండా ఉండటం కోసం సిసి రోడ్డుకి ఇరువైపులా మట్టి తోలియడం జరిగిందని గ్రామపంచాయతీలో ఉన్నటువంటి గ్రామాలలో ఏ సమస్య అయినా ప్రతి సమస్యకు మేము గ్రామాల వైపు పయనిస్తామని ప్రజలు సహకరించి ఎలాంటి సమస్యలు ఉన్న మాకు తెలియజేయాలని ప్రతి సమస్యను పరిశీలించి పై అధికారులకు తెలియజేసి ఆ సమస్యను పరిష్కరిస్తామని మమ్మల్ని గెలిపించిన ప్రజలందరు మేము ఎల్లవేళలా ప్రజల మధ్యనే ఉంటామని ప్రతి ఊరు ప్రతి వాడ ప్రతి గ్రామమలలో సమస్యల కోసం వస్తామని సమస్యలు ఉన్నచోట పరిష్కారం చేయటానికి మేము తప్పకుండా ముందుంటామని వారన్నారు. గ్రామాలలో విద్యుత్ స్తంభాలకు బల్బులు ఏర్పాటు చేస్తామని డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి శిరీష వార్డ్ మెంబర్ పూనెం మంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు..

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్**

**బోనకల్, ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలు చేస్తాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ తెలిపారు. లేబర్ కోడ్స్ వివి రామ్ జి చట్టం జాతీయ విత్తన విద్యుత్ సవరణ బిల్ల రద్దు చేయాలని సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీలు చేపట్టిన జీపు జాత మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి సోమవారం చేరుకుంది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో మాదినేని రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా ప్రజల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రాల జాబితాలో ఉన్న హక్కులను కూడా బిజెపి హరించి పార్లమెంట్ లో చట్టాలు చేస్తూ నియంత్రత్వ ధోరణి అవలంబిస్తుందని విమర్శించారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను అమలు, విద్యుత్ సాధన చట్టం విత్తన బిల్లు చట్టం వంటి అనేక వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. ఈ చట్టాలు దేశ ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తాయన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా వర్గీకరణ చేసిందన్నారు. వేతనాల కోడ్ 2019 ప్రకారం పారిశ్రామికవేత్తలు కనీస వేతనాలు ఇవ్వకుండా, తక్కువ వేతనాలతో పని చేయించుకునే వెసులుబాటుని కేంద్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇప్పటికే కనీస వేతనాలు కూడా లభించక కార్మికులు వేతనాల కొరకు ఆందోళన చేస్తున్నారన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్, కార్మికుల ట్రేడ్ యూనియన్ల పెట్టుకోకుండా ఆంక్షలు పెడుతుందన్నారు. సామాజిక భద్రత కోడ్ 2020 అసంఘీత కార్మికుల ద్వారానే కార్పొరేటర్ లాభాలు పొందవచ్చునని ఈ చట్టం స్పష్టం చేస్తుందన్నారు. ఈ చట్టాల వలన కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.



కార్పొరేట్ సంస్థలు తమ స్వలాభం కొరకే తప్ప కార్మికుల జీవన ప్రమాదాలు పెంచడం సామాజిక న్యాయం పాటించడం సామాజిక బాధ్యత నిర్వర్తించటం పన్నులు సక్రమంగా చెల్లించడం లాంటి పనులు చేయకుండా అక్రమ మార్గాల ద్వారా లబ్ధి పొందుతున్నారని విమర్శించారు. వీరికి కేంద్ర ప్రభుత్వం నేరుగా చట్టాల రూపంలో హక్కు కల్పిస్తుందని విమర్శించారు. జనవరి 19న జరిగే కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శన, బహిరంగ సభలో వేలాది మంది కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్యాణపు వెంకటేశ్వరరావు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరావు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుమెరుగు సత్యనారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్, రాష్ట్ర కమిటీ సభ్యులు బంధం వెంకటరాజ్యం, ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యురాలు పిన్నింటి రమ్య, శీలం నరసింహారావు, తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోత్ నరేష్ కో కన్వీనర్ నరేష్, బోయినపల్లి వీరబాబు సిపిఎం మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, దొప్ప కొరివి వీరభద్రం, కందికొండ శ్రీనివాసరావు, దూబ భద్రాచలం, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.




# యూనివర్సిటీ క్రికెట్ పోటీలకు బాణాపురం విద్యార్థినులు ఎంపిక

ముదిగొండ ప్రభాతవార్త:



ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన విద్యార్థినులు యర్ర. రచిత, మరికంటి భవ్య శ్రీలకు ప్రతిష్టాత్మక అంతర విశ్వవిద్యాలయాల మహిళా క్రికెట్ పోటీల్లో పాల్గొనే అవకాశం లభించింది. తమిళనాడు రాష్ట్రం చెన్నైలో జరగనున్న ఈ పోటీల కోసం కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా క్రికెట్ జట్టును సోమవారం వరంగల్‌లోని విశ్వవిద్యాలయ మైదానంలో ఎంపిక చేశారు. ఈ ఎంపికల్లో ప్రతిభ చూపిన బాణాపురం విద్యార్థినులకు జట్టులో చోటు దక్కింది. ఖమ్మం జిల్లాలోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతున్న రచిత, భవ్య శ్రీలు పుట్టి పెరిగిన బాణాపురం గ్రామంలోనే విద్యతో పాటు క్రికెట్ ప్రస్థానాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పి.డి. శ్రీనివాస్ వద్ద వీరు క్రికెట్‌లో శిక్షణ పొందారు. ఆ పాఠశాలలో క్రికెట్ సాధనకు అవసరమైన సదుపాయాలు, నాణ్యమైన శిక్షణ అందుబాటులో ఉండటం వీరి ప్రతిభకు మరింత దోహదపడింది. పాఠశాల దశలోనే స్కూల్ గేమ్స్ అండర్19 క్రికెటర్లుగా గుర్తింపు పొందిన వీరు, అదే ఒరవడిని డిగ్రీ స్థాయిలోనూ కొనసాగిస్తూ విశ్వవిద్యాలయ జట్టులో స్థానం సంపాదించారు. సెలెక్టర్లను మెచ్చుకునేలా ప్రదర్శన ఇచ్చారని, చెన్నైలో జరిగే టోర్నీతో వీరి క్రికెట్ కెరీర్‌కు మంచి మలుపు వస్తుందని శిక్షకులు పి.డి. శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# సిఆర్‌పిల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా షేక్ మహబూబ్ పాషా ఎన్నిక

**బోనకల్, ప్రభాతవార్త:** టీఎన్జీవోస్ భవన్ హైదరాబాద్ నందు సోమవారం సిఆర్పిల రాష్ట్రస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇప్పటి వరకు సిఆర్పిల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేసిన షేక్ మహబూబ్ పాషాను రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ సి ఆర్ పి ల సమస్యలను రాష్ట్ర



ఉపముఖ్యమంత్రి వర్యులు ,ఆర్థిక, ఇంధన మరియు విద్యుత్ శాఖామాత్యులు గౌరవనీయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామన్నారు .సీఆర్పీల ప్రధాన సమస్య అయిన ట్రావెలింగ్ అలవెన్స్ మరియు మొబైల్ బిల్ వెంటనే ఇప్పించుటకు కృషి చేస్తానని, సిఆర్పిల ఉద్యోగ భద్రతే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

# జీవో నెంబర్ 25 ప్రకారం హేతు బద్ధీకరణ చేస్తే ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశాలు..

**- టీఎస్ యుటిఎఫ్**

**బోనకల్, ప్రభాతవార్త :** జీవో నెంబర్ 25 ప్రకారం హేతుబద్ధీకరణ చేస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకుతీవ్ర అన్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయని. అట్టి జీవోను మార్పు చేయాలని ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు కనీసం ఉండేటట్లుగా తగిన చర్యలు తీసుకోవాలని, 50 మంది విద్యార్థులను పాఠశాలకు తరగతి ఉపాధ్యాయ నియమించాలనిసర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచిమినహాయింపు ఇవ్వాలని, అసంబద్ధమైన సీపీఎస్‌విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్నిపునరుద్ధరించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లం కొండ .రాంబాబు, జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిరక్ష్యధోరణి ప్రదర్శించడం సమంజసం కాదన్నారు. సర్వీసులోఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కల్పించేలావిద్యాహక్కు చట్టం 2009లో అవసరమైన మార్పులు చేయాలన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. టెట్ నుండి మినహాయింపుఇవ్వాలని, సిపిఎస్ విధానంని రద్దు చేయాలని మరియు ఎన్ఈపి 2020 ని రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీలో ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్(తిరితిది గివీ) ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింపజేయాలని , గురుకుల పాఠశాల సమయసారణిని మార్చాలని, మధ్యాహ్న భోజనాని ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వాలనే ఆలోచనను విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు నందమూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యం నిర్వహించిన రక్త దాన శిబిరం విజయవంతం..

**బోనకల్, ప్రభాతవార్త :** జాతీయ కాంగ్రెస్ నాయకురాలు వాయినాడ్



పార్ల మెంటు సభ్యులు ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా. ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ సహకారం తో. ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ నేత పైడిపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ. యువత అన్ని రంగాల్లో రాణించాలని, ముఖ్యం గా సేవా రంగం లో అనేక మందికి సహాయం చేసే వారిగా ఉండాలని, ఆశ్రయ సేవా సొసైటీ ద్వారా ఎన్నో ఏండ్లు గా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. మా పూర్తి సహకారం వీరికి ఉంటుంది అని ఆయన అన్నారు. రక్తదాన కార్యక్రమంలో 25 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, రావినూతల గ్రామ సర్పంచ్ భూక్యా భద్రూ నాయక్, తూటికుంట్ల సర్పంచ్ తుళ్ళూరీ లక్షీ ్మ నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేష్, సత్యనారాయణ ,మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, డేగల వేలాద్రి,గోవిందాపురం (ల) సెక్రటరీ . మురళీ మండల కాంగ్రెస్ నాయకులు, పాసంగుల పాటి కోటేశ్వరరావు,బీపీ నాయక్, శరత్, మర్సకట్ల సంజీవ రావు, బండి పవన్, నిమ్మతోట జనప్రియ కుమార్. ఆశ్రయ సేవా సొసైటీ నిర్వాహకులు, ఇరుగు నవీన్, తగరం రమేష్, కటకం రత్నాకర్,వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమైక్య పోరాటాల ద్వారానే చట్టాలను కాపాడుకోవాలి...

**చింతకాని ప్రభాతవార్త జనవరి 12:**



అందరూ సమ్మెక్యంగా పోరాటం చేస్తేనే చట్టాలను కాపాడుకోవచ్చని సిపిఎం రాష్ట్ర నాయకులు పున్న వెంకటేశ్వరరావు తెలిపారు మండల పరిధిలోని నాగులవంచ రైల్వే కాలనీ లో సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జీప్ జాత నిర్వహించడం జరిగింది. వికసిత్ భారత్ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని వామపక్ష పోరాట ఫలితంగా 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం 2005 రూపొందింది దీని ప్రకారం వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో 100 రోజులు పని కల్పించాలన్నారు ప్రస్తుతం రోజుకు 307 రూపాయలు ఇవ్వాలనీ దేశంలో మొత్తం వ్యయం 90 శాతం కేంద్రం 10 శాతం రాష్ట్రాలు భరించాలనీ ఆయన అన్నారు ఈ చట్టం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి దొరుకుతుందనీ కానీ కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని మార్చి వెత్తివేయడానికి ప్రయత్నాలు చేస్తున్నదను ఆయన దుయ్యబట్టారు మహాత్మా గాంధీ పేరు తొలగించి వికసిత్ భారత్ జి రామ్ జి పేరుగా మార్పు చేయడమే కాక రాష్ట్రాలు పది శాతం నుండి 4 భరించాలని నిర్ణయించిందనీ అనేక రాష్ట్రాలు ప్రస్తుత 10 భరించలేక పోతున్నాయన్నారు మహాత్మా గాంధీ పేరు తొలగించడం బిజెపి నేరపూరిత సభావాన్ని బహిర్గతం చేస్తున్నదన్నారు. కాబట్టి సమైక్య పోరాటం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని జిల్లా నాయకులు వారి వారి ప్రసంగాలలో ప్రసంగించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి విష్ణు , జిల్లా అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు , ఎర్ర శ్రీనివాస రావు , ఎస్ రమ్య , మాదినేని రమేష్ , వత్సవాయి జానకి రామయ్య , రైల్వే కాలనీ గ్రామ సర్పంచ్ లేత ఆకుల నాగేంద్ర , ఉప సర్పంచ్ బండి నరేష్ , మూడో వార్డ్ నెంబర్ మరియమ్మ , వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కొంగల రవి , గ్రామ సిపిఎం పార్టీ నాయకులు గంధం వీరబాబు, ఏరువ సత్యనారాయణ, ఇమ్మిడి నరసింహారావు, గ్రామ ప్రజలు, వ్యవసాయ కూలిదారులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి...

**లక్ష్మీ మ్మదేవిపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:**



స్థానిక లక్ష్మీ మ్మదేవిపల్లి లో గల త్రివేణి పాఠశాల నందు స్వామీ వివేకానంద జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వామి వివేకానంద ఆదర్శాలను అలవర్చుకుని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతూ ఉత్తమ సమాజ నిర్మాణానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, సేవాభావం పెంపొందించడంలో స్వామి వివేకానంద బోధనలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించే యువతకు ఆయన ఆలోచనలు నిరంతర ప్రేరణగా ఉంటాయని పేర్కొంటూ, స్వామి వివేకానంద జీవితం, వారి సందేశాలు నేటి సమాజానికి అత్యంత అవసరమని తెలిపారు. స్వామి వివేకానంద ఉన్నత ఆలోచనలను కేవలం స్మరించడమే కాకుండా, వాటిని మన దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్. ఓ మురళి కృష్ణ , సిఏసి నట్రాజ్, పాఠశాల ప్రిన్సిపాల్‌లు, వైస్ ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### - ఉద్యోగ నోటిఫికేషన్‌లు వెంటనే విడుదల చేయాలి

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 12 ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తన మేనిఫెస్టో లో 2 లక్షల ఉద్యోగాలు ఒక ఏడాదిలో ఇస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీని నిలబెట్టుకోవాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తూ సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యి రెండు ఏళ్ళు అయిన కూడా ఒక నోటిఫికేషన్ విడుదల చేయకపోగా 70వేల ఉద్యోగాలు ఇవ్వచం అని పచ్చి అబద్ధలు ప్రచారం చేయడం జరుగుతుంది. 2024 ఆగస్టు నెలలో అసెంబ్లీ సాక్షి గా జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన అదో అమలుకు నోచుకోకపోగా, ఆది 40వేల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఇదే లక్ష ఉద్యోగాలు ఇస్తాం అని పచ్చి అబద్ధలు ప్రచారం చేయడం జరుగుతుందని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడడం జరుగుతుంది దానికి నిరసనగా ఈ కొత్తగూడెం లో వందలది నిరుద్యోగులు నిరసన చేయడం జరిగింది.

## అభిమానుల సంబురాలు...

**పాల్వంచ టౌన్, జనవరి 12 ప్రభాతవార్త:**



ఈరోజు విడుదలయిన మెగాస్టార్ చిరంజీవి, నయన తార, విక్టరీ వెంకటేష్ నటించిన "మన శంకర వరప్రసాద్" సంక్రాంతి వస్తున్నారు.. సినిమా విడుదలై తెలుగు ఫిలిం ఇండస్ట్రీ రికార్డులు సృష్టించిన సందర్భంగా సోమవారం ఖాసిం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర థియేటర్ నందు ముందుగా పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెదబాబు, ఖాసీం, లగుపతి, స్వామి, బ్రహ్మం, మస్తాన్ భాను, వీరురామక్రిష్ణ, నాగరాజు, బాలాజీ, దేవా, భాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ సమ్మేళనం



**లక్ష్మీ మ్మదేవిపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:** మండలంలోని హేమచంద్రాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 20122013 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మాజీ ప్రధానోపాధ్యాయులు సమక్షంలో జరిగినది. విద్యార్డులు ఎంతో సంతోషంగా ఈ కార్యక్రమం లో పాల్గొని పూర్వపు ఉపాద్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జి.వెంకటేశ్వర రావు, కోటేశ్వరరావు,మోహనరావు, అమీరుద్దీన్, హరిక్రిష్న పాల్గొన్నారు.

## ఆర్.జె. హవాయి స్టీల్ డోర్ షాపును ప్రారంభించిన మంత్రి

**రుద్రంపూర్, జనవరి 12 ప్రభాతవార్త:** రామవరం ఎస్ సి బి నగర్ హైవే నందు ఆర్.జె. హవాయి స్టీల్ డోర్ షాపు ను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. సోమవారం రోజున ఎస్సీ నగర్ హైవే మెయిన్ రోడ్డు మెట్టు గార్డెన్స్ ఎదురు ఆర్.జె హవాయి స్టీల్ డోర్స్ షాప్ యజమాని ఎం.డి పాషా జునైద్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ఆహ్వానం మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, షాపును ప్రారంభించారు. వారితో పాటు మరో ముఖ్య అతిథి ఉమ్మడి ఖమ్మం జిల్లా మెంబర్ అఫ్ పార్లమెంట్ ( ఎం.పీ ) రామ సహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, కోనేరు సత్యనారాయణ, కంచర్ల చంద్రశేఖర రావు, పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టియుసి, పిట్ సెక్రటరీ లు, సెంట్రల్ కమిటీ, బ్రాంచ్ కమిటీ, ట్రెజరర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు, మిత్రులు శ్రేయోభిలాషులు భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌లు చురుకుగా పనిచేయాలి...

### - ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి

**పాల్వంచ టౌన్, జనవరి 12 ప్రభాతవార్త:** కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన సర్పంచ్‌లతో మొదటి ఆహ్వాన సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఎన్నికైన అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచుల విధులు, బాధ్యతలు,పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారం గ్రామాల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ఆయన వివరించారు.ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి ప్రతి సర్పంచ్ తప్పనిసరిగా హాజరై,పూర్తి అవగాహనతో గ్రామపంచాయతీలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు.ఈ సమావేశంలో కార్యాలయ సూపర్డెంట్ సుధాలక్షి మ్మ,ఎంపీఓ చెన్నకేశవులు,ఏపీవో పోరండ్ల రంగా,ఏపీఎం మీరాభి తదితరులు పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఘనంగా స్వామి వివేకానంద 164వ జయంతి వేడుకలు...

**కొత్తగూడెం టౌన్, జనవరి 12 ప్రభాతవార్త:**





స్థానిక కొత్తగూడెం లోని శారదకుటీర్ ప్రాంగణం లో గల సేవ భారతి వివేకానంద యువ కేంద్రంలో అధ్యక్షులు సరంజన అగర్వాల్, సెక్రటరీ పాండురంగ విఠల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిథిగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కొత్తగూడెం మెందు రాజమల్లు పాల్గొని మాట్లాడుతూ... వివేకానంద జీవిత చరిత్ర గురించి తెలుపుతు నేటి సమాజం సన్మార్గం లో నడవాలి అన్న, విలువలతో జీవించాలి అన్న, వివేకానంద బోధించిన ధర్మ మార్గమే అత్యున్నతమైనది గా తెలియ చేశారు. ప్రపంచం లోనే ఉపయోగ కరమైన జనాభా యువత అత్యధికంగా కలిగిన దేశం భారత దేశం అని దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అంటే యువతే ప్రధానం అని కొనియాడరు. అనంతరం ముఖ్య వక్త చేపూరి రామచంద్ర రావు (ఖమ్మం విభాగ్ కార్యవహ) ప్రపంచానిక జ్ఞాన జ్యోతుల తో నింపిన స్వామి వివేకానంద మన దేశం లో జన్మించటం ప్రతి యొక్క భారతీయుడికి గర్వకారణం అని కొనియాడారు. అలాంటి ధర్మాత్ములు నడిచిన నేటి బాలలకు తెలియచేయాలి, దత్తుడి జీవిత చరిత్ర ప్రతి యొక్క విద్యార్థి చదవి సమాజం లో నైతిక విలువలు, సామాజిక విలువలు కలిగి ఉన్నత పౌరులుగా ఎదగాలి అని సూచించారు. కార్యక్రమం అనంతరం వచ్చిన ప్రతి ఒక్కరికి జ్ఞాన ప్రసాదంగా స్వామి వివేకానంద గారి భారత జాతికి ఆశ జ్యోతి అని పుస్తకం తో పాటు మిఠాయి ను అందించారు. ఈ కార్యక్రమం లో భాగంగా పిల్లి రాజేశ్వరరావు, సత్యనారాయణ, మూర్తి, న్యాయవాదులు రాంప్రసాద్ రావు, వేణు వాసురావు, కృష్ణప్రసాద్, లావణ్య,రమేష్ నాయక్, అత్తులూరి మనిష్, నాగేశ్వర రావు బీజేపీ,విహెచ్పి శ్రీధర్, సురేష్ (వారాహి), కమిటీ సభ్యులు చందర్ రావు, వెంకటేష్, మదన్ రెడ్డి,పుర ప్రముకులు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి

**కొత్తగూడెం టౌన్, జనవరి 12 ప్రభాతవార్త:**

కొత్తగూడెం కార్పొరేషన్ పాత కొత్తగూడెం 12 డివిజన్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల ప్రకాశరావు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ రావు మాట్లాడుతూ... నేటి యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అన్నే శ్రీనివాసరావు సిపిఐ నాయకులు పడాల భవాని డాక్టర్ ప్రభాకర్, చిన్న టైలర్ ప్రభాకర్ తదితర డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జాతీయ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన న్యూఇరా విద్యార్థులు

**- అభినందించిన డి.ఇ.ఓ**

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 12, ప్రభాతవార్త:**

న్యూ ఇరా పాఠశాల విద్యార్థులు బి. శ్రేష్ట శ్రీ వి.టీనా తన్మయి ఆరోగ్యం పరిశుభ్రత విభాగంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్లో ప్రథమ బహుమతి సాధించి ఖమ్మం జిల్లాకు గర్వకారణ మయ్యారు. వారి ప్రదర్శన ఇప్పుడు దక్షి ణ భారత సైన్స్ ఫెయిర్ జాతీయ స్థాయి సైన్స్ ఫెయి ర్ లకు ఎంపికైంది. ఈ ఘనతను గురించిన ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి డి ఈ ఓ విద్యార్థులను అభినందించారు .వారి ప్రాజెక్ట్ వివరాలను ఆసక్తితో తెలుసుకున్నారు. విద్యార్థులను అభినందించి, వారి ఆలోచనాశక్తిని ప్రశంసించారు. జాతీయ స్థాయి పోటీల నుంచి తిరిగి వచ్చిన వారితో కలసి భోజనం చేస్తానని వారిని అధికారికంగా సత్కరిస్తానని తెలిపారు. న్యూఇరా పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు , డైరెక్టర్ డా పి.భూమేశ్వరరావుకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోడి.ఎస్.ఒ



ఆర్.శ్రీనివాస్, ఎన్.సి.ఎస్.సి కోఆర్డినేటర్ ఇ. వెంకటేశ్వర్లు న్యూఇరా చైర్మన్ ఐ.వి.రమణారావు , డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు , గైడ్ టీచర్ వి.రాధాకృష్ణ పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, జనవరి 12, ప్రభాతవార్త :**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఖమ్మం సారధి నగర్ కు చెందిన ఎస్.కే. అతిర్ 48వ డివిజన్ పరిధిలో తమ ఇంటి ప్రక్కన అనధికారీకంగా కారం, పిండీ మిల్లు నడుపుతున్నారని, దీనివల్ల తమ ఇంట్లో కుటుంబ సభ్యులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, కాలనీ యందు ఉన్న ఈ మిల్లును మార్చాలని దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వైరా పట్టణం శాంతినగర్ కు చెందిన కే. వేంకటేశ్వర్లు తనకు 69 సంవత్సరాల వయస్సు ఉందని, వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన కే. రమేష్ సిద్ధారం గ్రామానికి సంబంధించిన రేషన్ షాప్ డీలర్ పోస్ట్ ఖాళీగా ఉన్నట్టు



తెలిసిందని, తనకు అర్హత ఉన్నందున ఆ పోస్ట్ మంజూరు చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు సబ్ కలెక్టర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మధిర మండలం చిలుకూరి గ్రామ నివాసులు గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపును రద్దు చేయాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో ఆధునిక పరిజ్ఞానం రైతాంగం అలమరుచుకోవాలి

**- డ్రోన్ పరిజ్ఞానంపై అవగాహన సదస్సు**

**- ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం గాంధీ చౌక్ ప్రభాతవార్త జనవరి 12:**

ప్రముఖ పురుగుమందుల కంపెనీ బేయర్ వారి ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో వ్యవసాయ రంగంలో డ్రోన్ పరిజ్ఞానంపై అవగాహన సదస్సుని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీ విషయంలో యూరియాతో సమానంగా కాంప్లెక్స్ ఎరువుల్లో సబ్సిడీ ఇవ్వాలని కోరారు. సేంద్రియ వ్యవసాయం రైతులందరూ అలవాటు చేసుకోవాలని సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సహించే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో ఆధునిక పరిజ్ఞానం పై విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని వాటిని మన సన్నకారు రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. రైతులందరికీ మేలు చేసే డ్రోన్లను బేర్ కంపెనీ వారు అందుబాటులో ఉంచాలని ఆశించారు. సాగు భూమిని ఎరువులు, పురుగుమందులు అధికంగా వాడటం వలన వ్యవసాయ భూములు నిస్సారంగా మారుతున్నాయని ప్రతి రైతు తమ భూమిని భూసార పరీక్ష చేయించుకోవాలని. తెలంగాణ వ్యాప్తంగా భూసార పరీక్షలు వ్యవసాయ శాఖ ద్వారా ఉచితంగా చేస్తున్నామని తెలియజేశారు. రైతులందరికీ ఆరోగ్య కార్డు మాదిరిగానే, భూసార పరీక్ష కార్డు కూడా ఉండాలని సేంద్రీయ వ్యవసాయము మన అందరికీ శ్రీరామరక్ష అని, రైతులందరూ సేంద్రీయ వ్యవసాయ బాట పట్టాలని ఒక రైతుగా నేను



కోరుకుంటున్నాను. అధిక యూరియా వాడటం వలన పంటలకు రోగాలు, పురుగులు అధికంగా వస్తాయని, యూరియా వినియోగానికి వ్యక్తిగతంగా తాను వ్యతిరేకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ మేయర్ పునుకుల నీరజ. జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య, పునుకుల రాంబ్రంభం, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఉద్యమాలను నడిపించేది కళలే

**- కవుల కలమే ప్రజా పోరాటాలకు దీపస్తంభం**

**- సుద్దాల అశోక్ తేజ**

**- కమ్యూనిస్టులు లేరనేవారికి భయం ఎందుకు?**

**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త :**



పెణుగుల మధ్యే ప్రజా ఉద్యమాలు పుడతాయని, ఆ ఉద్యమాలకు ఊపునిచ్చేది కవుల కలాలేనని ప్రముఖ సినీ గేయరచయిత సుద్దాల అశోక్ తేజ స్పష్టం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల భాగంగా అభ్యుదయ రచయితల సంఘం, సిపిఐ ఖమ్మం జిల్లా సమితి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ప్రజలే ఇతివృత్తం - నిర్బంధాలకు వ్యతిరేకంగా కవిత్వమే ఆయుధంఈ సందర్భంలో 60 మంది కవులు రాసిన"నూరేళ్ల అరుణ కేతనం" కవితా సంకలనాన్ని ఆయన ఆవిష్కరించారు. అదేవిధంగా అరసం నేత కోంపెల్లి రామయ్య రచించిన"నా గమనం" కవితా సంపుటిని విడదీశారు. అశోక్ తేజ మాట్లాడుతూ... కమ్యూనిస్టుల త్యాగాలు వెలకట్టలేనివి.. ఆ త్యాగాలే ప్రజా చరిత్ర అని పేర్కొన్నారు."ఓట్లు, నోట్లు కోసం కమ్యూనిస్టుల పుట్టుక కాదు. సమాజ మార్పే వారి ఏకైక ధ్యేయం అని స్పష్టం చేశారు. కమ్యూనిస్టుల బలం ఓట్లు కాదు.. పోరాటాలు!సుద్దాల అశోక్ తేజ తీవ్రంగా ప్రశ్నించారు:"కమ్యూనిస్టులు లేరంటే, ఉంటే ఈ భయం ఏంటి?మోడీ-అమిత్‌లు ఎందుకు టార్గెట్‌లు విధిస్తున్నారు?"వందేళ్ల కమ్యూనిస్టు ప్రయాణం అనేక త్యాగాలను, పోరాటాలను దాచుకుందనీ, మరో వెయ్యేళ్లు ఆ పోరాటాలు ఆగవని ఆయన స్పష్టం చేశారు. పాటే ప్రజా చైతన్యానికి బలప్రధం : కూనంనేనికవి సమ్మేళనంలో కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. "వంద ఉపన్యాసాల కంటే ఓ పాటే ఎక్కువగా ఆలోచింపజేస్తుంది" అని అభిప్రాయపడ్డారు. కమ్యూనిస్టు భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే శక్తి సాహిత్యానిదేనన్నారు."అభ్యుదయ భావాలను అడ్డుకునే శక్తి ఎక్కడా లేదు"కూనంనేని అన్నారు."అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా కమ్యూనిస్టు ఉద్యమం నిలిచింది.. జెండా ఎగురుతోంది. కవులు, కళాకారులు ఉద్యమాలకు జీవం పోస్తున్నారు".

**- కవులకు ఘన సత్కారం**

నూరేళ్ల అరుణ కేతనం కవితా సంకలనం కోసం కవితలు అందించిన రచయితలను జ్ఞాపికలతో సత్కరించారు. సభలో అరసం, సిపిఐ నేతలు దండి సురేష్, లెనిన్ శ్రీనివాస్, పల్లెర్ల వీరస్వామి, రౌతు సుదర్శన్, కవులు పాల్గొన్నారు.



# ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కి సంక్రాంతి సెలవులు

**ఖమ్మం గాంధీచౌక్ ప్రభాతవార్త జనవరి 12:**

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కి సంక్రాంతి పండగ సందర్భంగా జనవరి 14 నుండి 18 తేదీ ఆదివారం వరకు వారాంతపు సెలవులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ప్రవీణ్ పత్రిక ప్రకటన తెలియజేశారు. తిరిగి జనవరి 19, 2026 నుండి అన్ని యార్డుల నందు క్రయవిక్రయాలు జరుగుతా యని ఎందుకుగాను రైతు సోదరులు, మరియు సమస్త మార్కెట్ వినియోగదారులు సహకరించవలసిందిగా కార్యదర్శి పత్రికా ప్రకటనలో కోరుచున్నారు.

# పినపాక ఏజెన్సీలో గ్రేస్ సేవలు అభినందనీయం

- పినపాక ఎమ్మెల్యే పాయం
- మణుగూరు గ్రేస్ క్యాంపస్‌లో నిరుపేదలకు దుప్పట్లు, నిత్యవసరాలు పంపిణీ



**మణుగూరు ప్రభాతవార్త, జనవరి 12:**

మణుగూరు మండల కేంద్రంలోని వాగుమల్లారంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ (జీ ఎస్ ఎస్) ఖమ్మం ఆధ్వర్యంలో సోమవారం పేద వృద్ధులు, వితంతువులు, నిరాశ్రయులకు, దుప్పట్లు, చీరలు, నిత్యావసర వస్తువుపంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు జాకబ్ తో కలిసి 500 మందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూసమాజంలో పేదలు, వితంతువులు, వృద్ధులకు అండగా నిలిచే గ్రేస్ సర్వీస్ సొసైటీ వంటి సంస్థలు నిజమైన సామాజిక బాధ్యతకు ప్రతీకలు అన్నారు. పినపాక ఏజెన్సీలో నిరంతర సేవలు అందిస్తూ ఈ ఏడాది సుమారు 500 మంది వితంతువులు, వృద్ధులకువస్తువులు పంపిణీ చేయడంఅత్యంత అభినందనీయమని అన్నారు. ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిజీ ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం. జాకబ్ ను, సంస్థ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ప్రెసిడెంట్ జాకబ్ తో 34 సంవత్సరాల అనుబంధం ఉందని,నిరంతర్దాయ సేవలను గుర్తించి మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా గౌరవప్రదమైన విశిష్ట సేవ అవార్డు నిచ్చి సత్కరించిందని తెలిపారు.. అనంతరం ఎం జాక బ్ మాట్లాడుతూ గ్రేస్ సర్వీస్ సొసైటీ ద్వారా పేద ప్రజలకి, అనాధ బిడ్డలకి చేయూతనిస్తూ మంచి నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజ అభివృద్ధిలో మా సంస్థ ఎప్పుడు భాగస్వామిగా ఉంటుందని మీలాంటి నాయకుల యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ సంస్థకు ఉండాలన్నారు. తొలు త నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకుశాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎస్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎల్. ప్రసాద్ , మణుగూరు బ్రాంచ్ ఇంచార్జ్ కె మాథ్యూ పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుపీరినాకి నవీన్ శివ సైదులు,కూచిపూడి బాబు,రహీం పాషా, సామ శ్రీనివాస్ రెడ్డి, కలబోయిన మాధవరావు, , పాల్వంచ రాములు, పూణెం రమేష్, కారం పూజిత, గాండ్ల సురేష్, కొమరం మధు కిరణ్, కొరగట్ల లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శత వసంతాల ముగింపు సభను జయప్రదం చేయండి

- పేదల కష్టాలు, కన్నీళ్లు గుర్తించేది ఎర్ర జెండానే
- ఉద్యమాలు, పోరాటాల ఫలితంగానే జనాదరణ
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా




**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 12:**

అశ్వాపురం మండలకేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో సోమవారం ఎడెల్లి కమలాకర్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పేదల కష్టాలు,కన్నీళ్లు గుర్తించేది ఎర్ర జెండానే అని, పోరాటాలు, ఉద్యమాల ఫలితంగానే సిపిఐ పార్టీ రోజురోజుకీ జనాదరణ పొందుతుందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. పజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు. నూరేళ్ల ఈ చరిత్రలో అలుపెరుగని పోరాటాలు చేసి అనునిత్యం ప్రజల గుండెల్లో నిలిచిందని, భారత కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, పోరాటాల ఖిల్లా గా పేరు ఉన్నటువంటి ఈ గడ్డపై దేశవ్యాప్త భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభ జరుగుతుందని,ఈ సభకు వేలాదిగా ప్రజానీకం తరలివచ్చి ఈ ఒక సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కమటం వెంకటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్,ఏఐటీయూసీ మండలం అధ్యక్షులు రాయపూడి రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి,సిపిఐ మండల సహాయ కార్యదర్శులు మేలపురం సురేందర్ రెడ్డి, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, పగిడిపల్లి జంపయ్య,దంతాల జగదీష్, కమటం వీరన్న,బండ్ల తిరుపతయ్య, కంచర్ల రవి, కల్లూరు నరసింహారావు, ఇరుగు శ్రీకాంత్, చిలుకాని శ్రీనివాస్, మర్రి నాగరాజు, దండి నాగేష్, మిత్తుల జి ఆర్, సబ్కా అజయ్, బడేటి ప్రవీణ్, ముత్తబోయిన వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు మున్సిపాలిటీని ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతా

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 12:**



మణుగూరు మున్సిపాలిటీ ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మున్సిపాలిటీలోని చిన్నరాయి గూడెం గ్రామం వద్ద గల చింతలకుంట అలుగు వాగుపై రూ. 67 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వర్షాకాలంలో చింతలకుంట అలుగు వాగు ఉధృతంగా పొంగిపొర్లడం వల్ల గ్రామస్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రూ.67 లక్షలతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధిత అధికారులతో చర్చించి పనులు ప్రారంభించడమైందని తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే రవాణా



సౌకర్యం మెరుగుపడి, వర్షాకాలంలో గ్రామానికి ఎలాంటి అవరోధాలు లేకుండా రాకపోకలు కొనసాగి, ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు భారీ ఊరట కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ రామారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, శివ సైదులు గారు, కూచిపూడి బాబు , రహీం భాషా , దొడ్డ వెంకటప్పయ్య , మాధవరావు, గాండ్ల సురేష్ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

### - అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాయం శంకుస్థాపన

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో గల కమలాపురం గ్రామంలో సోమవారం రూ.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సైడ్ డ్రైనేజ్ కాలువల నిర్మాణ పనులకు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ , డిప్యూటీ తాసిల్దార్ రామారావు, మున్సిపల్ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనార్టీ అధ్యక్షులు రహీం భాషా, దొడ్డ వెంకటప్పయ్య,, సమితి సింగారం సర్పంచ్ మాధవరావు , ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ , మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## వివేకానందుని ఆదర్శంతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- ఎంపిఓ వెంకటేశ్వరరావు

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 12:**



స్వామి వివేకానంద ఆదర్శాలు భారతదేశ యువత ఉన్నత లక్ష్యాల సాధనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. ఇ బయ్యారంలో గల శ్రీ వివేకానంద ఉచిత లైబ్రరీ కోచింగ్ సెంటర్ వద్ద సోమవారం జరిగిన వివేకానంద జయంతి వేడుకలో ఆయన పాల్గొన్నారు.వివేకానంద ఉచిత కోచింగ్ సెంటర్ డైరెక్టర్ శ్రీరామ్ బృహస్పతి తో కలిసి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని సూచించారు.స్వామి వివేకానంద స్వరం శతాబ్దం దాటినా నేటికీ అయన మాటలు యువకుల హృదయంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్,ఉపాధ్యాయులు భద్రయ్య, అనుమాటి వెంకటేశ్వర్లు,రాము, నివేదన్, లతా తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల టూ దుబ్బతండా రోడ్ జంగిల్ తొలగింపు పనులు ప్రారంభం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 12:**

మండల పరిధిలోని కాకర్ల గ్రామం నుంచి దుబ్బతండా గ్రామం వైపు వెళ్లే తారు రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఏపుగా ఎదిగి రోడ్డును దట్టంగా కమ్మేసాయి. దాదాపు ఏడాది కాలంగా రోడ్డు పక్కన చెట్ల తొలగింపు పనులు చేపట్టకపోవడంతో, వర్షాకాలంలో మరింత గుబురుగా అల్లుకుపోయాయి. అసలే సింగిల్ రోడ్డు కావడం, ఇరువైపులా దట్టంగా చెట్లు అల్లుకుపోవడంతో రోడ్డు మార్జిన్ కూడా ప్రయాణికులకు కనిపించకుండా పోయింది. అంతేకాక రోడ్డు మలుపుల వద్ద ముళ్ళపొదల కారణంగా ప్రమాదకరంగా మారింది. రోడ్డు మలుపుల వద్ద వాహనాలు ప్రమాదానికి గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గం రోడ్డు మరమ్మత్తులపై దృష్టి సారించింది. ఎట్టకేలకు సోమవారం డోజర్ తో రోడ్డుకు ఇరువైపులా జంగిల్ కటింగ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోతు బుల్లి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, ఉప సర్పంచ్ రాచబంటి కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల యువజన ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ, పార్టీ మండల నాయకులు చెరుకుమల్లి నవీన్, పాతర్లపాటి వెంకయ్య, బానోతు దశరథ్, లచ్చిరాం, గుగులోతు నరసింహ, మిరియాల ఫ్రాన్సిస్, కుంటిగొర్ల రాము, నాగరాజు, సున్నం ప్రసాద్, దాసోజు బ్రహ్మం, చిమట వెంకటేశ్వర్లు, ఎరిదేశి వెంకటేష్, కంపసాటి చిన్న కృష్ణయ్య, వెంకన్న, ముక్తేశ్వరరావు, చిన్న పాపారావు, హుస్సేన్, సాయి, ఉదారి రాము, మద్దిబోయిన గోపాలరావు, సతీష్, సొబ్బని వెంకన్న, పాముల రామ నరసయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# ఘనంగా సింగరేణి ఎగ్జిక్యూటివ్ క్రికెట్ టోర్నమెంట్

**- విజేత కొత్తగూడెం రీజియన్ టీం**

**రుద్రంపూర్, జనవరి 12 ప్రభాతవార్త:**





కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ నందు గల ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం నందు ఇంటర్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ క్రికెట్ టోర్నమెంట్ (క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్) ఫైనల్ మ్యాచ్ కొత్తగూడెం రీజియన్ టీం తో బెల్లంపల్లి రీజియన్ టీం తలపడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం రీజియన్ టీం 20 ఓవర్లకు 05 వికెట్లు కోల్పోయి 175 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించాక బెల్లంపల్లి రీజియన్ టీం 16 ఓవర్లకు 110 పరుగులకు అల్ అవుట్ (10 వికెట్స్) కోల్పోయి ఓడిపోయారు. గత సంవత్సరంలో బెల్లంపల్లి రీజియన్ టీం ఈ ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్ లో గెలుపొందింది మరియు 2025 సంవత్సరంలోనీ ట్రోఫీ కూడా విజేతగా నిలిచి ఉంటే రెండు పర్యాయాలు విజేత నిలిచింది, 2025 సంవత్సరంలో నిర్వహించిన టోర్నమెంట్ లో కూడా విజేతగా నిలిచినట్లయితే క్రీసెట్ టోర్నమెంట్ ట్రోఫీ ని మూడు పర్యాయాలు గెలిచిన టీంగా అర్హత పొంది ట్రోఫీని అందకుని ఉండేది కానీ కొత్తగూడెం రీజియన్ వారు ఈ సంవత్సరం గెలుపొందడంతో ట్రోఫీ ని బెల్లంపల్లి రీజియన్ టీం కు చెందకుండా చేశారు. ఈ కార్యక్రమము కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అధ్యక్షతన ముఖ్య అతిథిగా సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కే.వెంకటేశ్వర్లు, విశిష్ట అతిధిగా డైరెక్టర్ (ఈ ఎం),ఎం. తిరుమల రావు విచ్చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), డైరెక్టర్ (ఈ ఎం) ఎం. తిరుమలరావు క్రెసిట్ క్రికెట్ టోర్నమెంట్ విన్నర్స్, రన్నర్స్ టీం లకు బహుమతులను బహూకరించారు. అలాగే ఎగ్జిక్యూటివ్ టీం మరియు సీనియర్ ఎగ్జిక్యూటివ్ టీం ల పోటీల యందు కూడా కొత్తగూడెం అండ్ కార్పొరేట్ రీజియన్ టీం గెలుపొందింది. రన్నర్ ఆఫ్ టీం గా బెల్లంపల్లి అండ్ రామగుండం రీజియన్ టీం నిలిచారు అదేవిదంగా మహిళా ఎగ్జిక్యూటివ్ టీంలలో కొత్తగూడెం ఏరియా మహిళా ఎగ్జిక్యూటివ్ విజేతగా నిలవగా సత్తుపల్లి మహిళా ఎగ్జిక్యూటివ్ టీం రన్నరప్ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ తో పాటు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, జీఎం (సిపిపి) మనోహర్ గారు, జీఎం (ఫైనాన్స్) ఎం. సుబ్బారావు, కొత్తగూడెం ఏరియా ఎస్. ఓ. టు జీఎం జీవి కోటిరెడ్డి, కొత్తగూడెం ఏరియా సిఎంఓఎఐ ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహారావు, కే.విజయ వెంకటేశ్వర్లు, జి. మధురవాణి షాలేం రాజు, కమిటీ మెంబర్ పాలడుగు శ్రీనివాస్, ఎజీఎం(సివిల్) సిహెచ్ రామకృష్ణ ఎజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఇతర విభాగాధిపతులు, అధికారులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఉపాధ్యాయుల సమస్యలపై స్పందన ఏది : టీపీటీఎఫ్

**ఇల్లందు అర్బన్, జనవరి 12, ప్రభాతవార్త:**



ఉపాధ్యాయ సమస్యల పైన ఉద్యమించడానికి టిపిటిఎఫ్ ముందు ఉంటుందని మండల అధ్యక్షుడు భూక్యా వెంకట్రాం ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బతికి ఉన్నవారికి బతకడానికి డబ్బులు ఇవ్వకుండా చనిపోయిన వారికి ప్రమాద భీమగ 1.02 ప్రకటించడం విడ్డూరం. ఆశల పల్లకిలో ఊరేగిస్తూ మైమరిపిస్తుంది ఈ ప్రభుత్వం. పి ఆర్ సి ని ప్రకటించి డి ఏ ను,ఇవ్వాలని ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు పెన్షనరి ప్రయోజనాలను ఇవ్వాలి అనారోగ్య సమస్యలతో పిల్లల చదువులు పెళ్లిళ్లు చేయాలని దాచుకున్న డబ్బులు రాక కాలం చెల్లిస్తున్నారు ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల జి పి ఎఫ్,టి ఎస్ జి ల్ ఐ, సరెండర్ లీవ్ లను. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. సి.పి.ఎస్ ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి.ఆశ్రమ పాఠశాలలో పండిట్ పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతి కల్పించాలి.

# బాలల హక్కుల రక్షణకు సమిష్టిగా కృషి చేయాలి: తహసీల్దార్ భగవాన్ రెడ్డి



**ములకలపల్లి, జనవరి 12 ప్రభాతవార్త :** బాలల హక్కుల రక్షణ మరియు వారి భద్రత కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని ములకలపల్లి తహసీల్దార్ భగవాన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో గుడ్ షెప్పర్డ్ స్వచ్చంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులు రక్షణ అనే అంశంపై మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ.. చిన్నారులు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామ స్థాయిలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు ప్రాథమికంగా గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. బాలల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలన్నారు.

**- బాల్య వివాహాలపై అవగాహన అవసరం**

వైద్యాధికారి సాయి కళ్యాణ్ మాట్లాడుతూ.. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలను ప్రజాప్రతినిధులకు వివరించారు. ముఖ్యంగా కౌమార బాలికలకు మరియు వారి తల్లిదండ్రులకు ఆరోగ్య పరమైన సమస్యలపై అవగాహన కల్పించాలని, గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, ఎంపీఓ రమేష్, సర్పంచులు కొర్స చంద్రలేఖ, సోడే చైతన్య, కల్లూరి కిషోర్, చిన్న రాములు, తుర్రం శ్రీను, తానం పద్మ, వగ్గల రాధా, గడ్డం సుజాత, కుంజా వినోద్, మడకం రవి, పలు పంచాయతీల ఉప సర్పంచులు మరియు కార్యదర్శులు గుడ్ షెప్పర్డ్ సంస్థ ప్రతినిధులు ఉదయ, దీప్తి, రాజ్యం, బెనోసియా, మరియు సంస్థ సిబ్బంది సుజాత, నాగరాజు, సందీప్, బాలరాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇమామ్ కుటుంబానికి అండగా ఉంటాం

**- మాజీ ప్రిన్సిపల్ వెంకట్రావు సిబ్బంది, విద్యార్థులు**

**ఇల్లందు అర్బన్, జనవరి 12, ప్రభాతవార్త:**



ఇల్లందు పట్టణం స్థానిక 14 వ వార్డు నందు షేక్ఇమామ్ కొద్ది రోజుల క్రితం మరణించడంతో వారి కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో వారికి తమ వంతుగా ఆర్థిక సాయం అందించడం జరిగింది వారి కుటుంబానికి ఎటువంటి అవసరమైన దానిలో భాగస్వామి కావటానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాంఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల మాజీ ప్రిన్సిపాల్, పరుచూరి వెంకట్రావు, సిబ్బంది, జగన్ ,బాబ్జి భూపాల్ రాములు, పూర్వ ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి, పంచాయితీ అభివృద్ధిలో కీలక పాత్ర సర్పంచ్లదే

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**రుద్రంపూర్, జనవరి 12 ప్రభాతవార్త:**



గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జి.ఎల్.ఎస్ జెఏసి ఆధ్వర్యంలో ఘనంగా గిరిజన లంబాడి సర్పంచ్ఉప సర్పంచ్ ల సన్మాన మహోత్సవ అభినందన సభ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కునంలేని సాంబశివరావు హాజరై మాట్లాడుతూ...నూతన సర్పంచ్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి సర్పంచ్లు తండాల అభివృద్ధికి కృషి చేయాలని దేశ సమాగ్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషించి గ్రామపంచాయతీలో పాలుపంచుకోవాలని ,ప్రతి సమస్యను దగ్గరుండి సమస్య పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని అన్నారు. ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ జాక్ చైర్మన్ మాట్లాడుతూ... తండా పంచాయితీని తండా అభివృద్ధి బోర్డుగా ఏర్పాటు చేయాలని,తండా పంచాయితీని రెవిన్యూ పంచాయితీగా గుర్తించాలని, ఏజెన్సీ చట్టాలను,జిఓ 3 స్థానంలో కొత్త జిఓ రావడంలో సర్పంచ్ లు భాగస్వామ్యం కావాలని అన్నారు. గిరిజన చట్టాలైన పెస చట్టం పరిరక్షణ ఏజెన్సీలో 100 శాతం రిజర్వేషన్ల విద్యా ఉద్యోగాల్లో గిరిజన్లో వాటా వారికి చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామ పంచాయతీలోని యువత గంజాయికి బానిస కాకుండా చూడాలని గంజాయి మహమ్మారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గూగులోతు రాజేష్ నాయక్ .,జాక్ సెక్రటరీ జనరల్ రమేష్,న్యాయవాది బానోత్ రమేష్ నాయక్ ,వైస్ చైర్మన్ లు లావుడియా ప్రసాద్ నాయక్, మాలోత్ విగ్నేష్ నాయక్, లాకావత్ వెంకటేశ్వర్లు, బట్టు జుంకీలాల్ నాయక్ , బోడా లాలు నాయక్ గూగులోతు కృష్ణ నాయక్, భూక్యా వెంకట్ నాయక్, హథీరాం నాయక్, జీ .శ్రీనివాస్ నాయక్, జేఏసీ అధికార ప్రతినిధిలు రవి రాథోడ్ ,లావూరి శ్రీనివాస్ నాయక్, చుంచుపల్లి మండలం మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి బాయి, బాదావత్ సీతారాం,ధరావత్ ప్రేమ్ చంద్ నాయక్ నాయక్ , జిఎల్ఎస్ జాక్ కోశాధికారి మంగీలాల్ నాయక్,జనరల్ సెక్రటరీ మోహన్ నాయక్, గూగులోతూ దేవిలాల్ నాయక్, జాక్ ప్రధాన కార్యదర్శులు నువ్వునావత్ రాంబాబు నాయక్ ,సురేష్ నాయక్, దుర్గాప్రసాద్ నాయక్, నూనావత్ బాలాజీ నాయక్, బర్మావత్ హరి నాయక్, జరుపులా లచ్చు నాయక్, భూక్య లక్ష్మణ్, బిచ్చ నాయక్ , నాగేశ్వరరావు పాడియా, ఉపేందర్ నాయక్,జాయింట్ సెక్రటరీలు భూక్యా శ్రీను, భానోత్ సేవ్య నాయక్, బానోతు కిషన్ నాయక్, మాలోత్ బాలు, వంకుడోత్ రమేష్ బాబు, ధరావత్ నాగరాజు నాయక్ , ఆర్గనైజింగ్ సెక్రటరీలు శీను నాయక్ బాలు, నాయక్, సక్రూ నాయక్, లావుడియా పూర్ణ నాయక్, శ్రీనివాస్ నాయక్ రాజ్ కుమార్ నాయక్, రాంసింగ్ నాయక్, సురేష్ నాయక్, బాబురావు నాయక్, రూప్ల నాయక్, భట్టు హుస్సేన్ నాయక్, అనిల్ నాయక్, మీడియా సెక్రెటరీ పూర్ణచంద్ర నాయక్, వినోద్, నాగరాజు నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది లంబాడి సర్పంచులు ఉపసర్పంచ్లు పాల్గొన్నారు.వందల మంది లంబాడి ప్రముఖులు పాల్గొన్నారు.

## ఈనెల 21 నుంచి నరసాపురం మినీ మేడారం జాతర

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 12:**

మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలోని శ్రీ సమ్మక్క, సారలమ్మ దేవతల జాతర తేదీలను నిర్వాహకులు ఖరారు చేశారు. గత 24 ఏళ్లుగా రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం మహాజాతరకు వారం రోజులు ముందుగా పడమట నర్సాపురంలో మినీమేడారం జాతరను నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 21, 22, 23 తేదీల్లో మినీ మేడారం జాతర నిర్వహిస్తున్నట్లు జాతర నిర్వహణ, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలందరూ కుటుంబ సమేతంగా జాతరకు తరలివచ్చి ఆదివాసి వనదేవతలైన సమ్మక్క,సారక్క దేవతలను దర్శించుకొని ఆశీస్సులు పొందాలని కోరారు. జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులు జరిగే జాతర కార్యక్రమాల వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

# వాగ్దానాల హామీకి కట్టుబడి ఉన్నాం

## ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి దమ్మపేట గ్రామ అభివృద్ధికి ప్రణాళిక సిద్ధంసర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు

*దమ్మ పేట రూరల్ జనవరి 12 ప్రభాతవార్త :*

ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉన్నామని ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని దమ్మ పేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు అన్నారు. సోమవారం ఖి వార్త ఖి ప్రతినిధితో ముఖాముఖి మాట్లాడారు. ముందుగా సర్పంచ్ ఎన్నికలలో విజయం కట్టబెట్టిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేశామని తీర్మానాలు ప్రవేశపెట్టి వాటిని నెరవేస్తామన్నారు. గ్రామ అభివృద్ధికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహాయ సహకారాలతో ఇచ్చిన హామీలే కాకుండా ప్రజలకు అవసరమైన హామీలు కూడా ప్రజల భాగస్వామ్యంతో పూర్తి చేస్తామన్నారు. గ్రామంలో100 సిసి రోడ్లు అవసరమని గుర్తించామని ప్రతి వీధికి సిసి రోడ్డు లక్ష్య ్యంగా పని చేస్తామన్నారు. 45 ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన వాటర్ సిమెంటు పైపులను తొలగించి వాటి స్థానంలో కొత్త పైపులైన్ ఏర్పాటు చేస్తామన్నారు. దమ్మపేట గ్రామపంచాయతీలో ఏడు ట్యాంకులు, పది మోటర్లు పనిచేస్తున్నాయన్నారు. అవసరమైన చోట అర్బన్ కాలనీలో కొత్త మోటర్ ను ఏర్పాటు చేశామని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వద్ద కొత్త వాటర్ ట్యాంక్ కట్టాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామంలో షాపింగ్ కాంప్లెక్స్, గ్రంథాలయం, పబ్లిక్ టాయిలెట్స్ పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గ్రంథాలయం మంజూరు చేశారని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఆధునిక టెక్నాలజీతో నిర్మాణం చేపడతామన్నారు. అలాగే పాత ఎమ్మార్వో ఆఫీస్ ఎమ్మెల్యే ద్వారా రెవెన్యూ మంత్రితో మాట్లాడి స్థలాన్ని గ్రామపంచాయతీ స్వాధీనంలోకి తీసుకొని షాపింగ్ కాంప్లెక్స్ కు శ్రీకారం చుడతామన్నారు.పాత సంత జరిగే స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తామన్నారు. గ్రామంలోని మౌలిక వసతులైన త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుద్ధం వంటిపై ప్రత్యేక దృష్టిని సారించామని, ఇప్పటికే కల్వర్టులోని మట్టిని తీయడం జరుగుతుందన్నారు. పేరంటాల చెరువు అలుగు నుంచి కోమళ్ళ చెరువుకు వెళ్లే అలుగుపై ఇరుకు వంతెనల వలన ఇంటి నివాసాలకు ముంపు ఏర్పడుతుందని, కొత్త వంతెనలు నిర్మించి ముంపు నివారణ తగ్గిస్తామన్నారు. కార్తీక మాసంలో మహిళలకు ఇబ్బంది లేకుండా పేరంటాల చెరువు వద్ద స్నానాల ఘట్టం,కార్తిక దీపాలు వెలిగించడానికి ఏర్పాటు చేస్తామన్నారు. అప్ప కుంట చెరువు కాలువ ఆక్రమణకు గురైందని దాని వెలికి తీస్తామన్నారు. రాంజీ కుంట లోమినీ ట్యాంక్ ప్రపోజల్ ఉందని ఎమ్మెల్యే జారె ఇచ్చిన మాట ప్రకారం అది పూర్తి చేస్తామన్నారు. ఇళ్ల పైనుంచి ఉన్న 11 కేవీ వైర్లను తొలగిస్తామని, పై అధికారుల సూచన మేరకు డ్రైనేజీ పై షాపులను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తామన్నారు. వీధి కుక్కల సమస్య పరిష్కారం చూపుతామన్నారు. ఇంకా ప్రజలకు అనుగుణంగా ఉన్న సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తామని ప్రజలు తమకు ఇచ్చిన అవకాశాన్ని అభివృద్ధి ద్వారా సద్వినియోగం చేసుకుంటామని తమకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేశారు.





## మున్సిపల్ ఓటర్‌ల తుదిజాబితా ప్రకటన

### 22వార్డులకు గాను మొత్తం 16850 ఓట్లు

*అశ్వారావుపేట రూరల్, జనవరి 12 ప్రభాతవార్త:*

రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా అశ్వారావుపేట పురపాలక సంఘ కార్యాలయంలో ఎన్నికల సంఘం ఆదేశానుసారం మున్సిపల్ కమీ



షనర్ బి నాగరాజు ఆధ్వర్యంలో ఎన్నికల ఓటర్ల తుది జాబితాను సోమ వారం ప్రకటించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అశ్వారా వుపేట, గుర్రాలచెరువు, పేరాయిగూడెం పంచాయతీలను మున్సిపాలిటీ ఏర్పాటు అయిన విషయం తెలసిందే. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులకు గాను మొత్తం 16850 ఓటర్లు ఉన్నారని ఇందులో పురుషులు 8085, స్త్రీలు 8761 మంది, ఇతరులు నలుగురు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గౌతమిస్కూల్‌లో స్వామి వివేకనంద జయంతి

*అశ్వారావుపేట రూరల్, జనవరి 12 ప్రభాతవార్త:*

అశ్వరావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గౌతమి పబ్లిక్ స్కూల్ నందు సోమవారం స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. యువజన దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా అందులో పాల్గొన్న వారికి అశ్వరావుపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు, అమృతవల్లి కోటేశ్వరరావు, సీనియర్ ౹లెన్ పి డి జె చేతుల మీదుగా బహుమతలను ప్రదానం చేశారు. వివేకానంద స్వామి యొక్క స్ఫూర్తిని కొనియాడటం జరిగినది ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని వారి యొక్క జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్స్ కొఠారి చలపతిరావు, యుఎస్ ప్రకాష్‌రావు, కార్యదర్శి బల్మూరి సూర్యరావు, నాగవల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం కార్యాలయంలో చామర్తి పుండరీకాక్ష 30వ వర్ధంతి

*దమ్మ పేట, జనవరి 12 ప్రభాతవార్త:*

సిపిఎం పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ చామర్తి పుండరీకాక్ష శాస్త్రి 30వ వర్ధంతిని స్థానిక సుందరయ్య భవన్‌లో సోమవారం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా పుండరీకాక్ష శాస్త్రి చిత్ర పటానికి మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మి ్మ నారాయణ వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో వక్తలుగా మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ సనాతన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన పుండరీకాక్ష ప్రపంచంలోనే మహత్తరమైన మార్క్సిస్టు సిద్ధాంతంను నమ్మి ఎర్రజెండా ను భుజానికి ఎత్తుకొని జీవించిన కాలం మొత్తం కష్టజీవుల కోసం కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతులు కోసం వారి వారి సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. దమ్మపేట మండల పార్టీ మొట్టమొదటి కార్యదర్శిగా పనిచేశారని పట్టణంలోని ఆనాడు అర్బన్ కాలని ఏర్పాటు లో అక్కడి నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించారని, పౌరోహిత్యం చేస్తూ వచ్చిన డబ్బులు మొత్తం నిరుపేద లకు పంచిపెట్టిన గొప్ప మానవతా వాది అని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సభలో పార్టీ దమ్మపేట టౌన్ కార్యదర్శి కొప్పుల శ్రీనివాసరావు, బోగ్యం నరసింహారావు, కొలికిపోగు శ్రీనివాసరావు, కామినేని రమేష్, శీలం శ్రీనివాస్‌రావు, చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.







## సెంట్రల్ లైటింగ్ ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి

*దమ్మ పేట రూరల్ జనవరి 12 ప్రభాతవార్త :*



దమ్మపేట సెంట్రల్ లైటింగ్ ను రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి తో కలిసి ప్రారంభించనున్నారు. వారితో పాటు ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షురాలు తోట ప్రసన్న విచ్చేయుచున్నట్టు దమ్మపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న శెట్టి చిట్టిబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాస్ ,నాయకులు పగడాల రాంబాబు, అత్తులూరి వెంకట రామారావు, చిన్న శెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్ లు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనవలసిందిగా కోరారు.

## రెండు పంచాయతీల ప్రజలే ఇసుకను వాడుకోవాలి

*అశ్వారావుపేట రూరల్, జనవరి 12 ప్రభాతవార్త:*

మండలంలోని గుమ్మడవల్లి, కోయరంగాపురం గ్రామ పంచాయతీల



పాలకవర్గ నాయకులు, గ్రామ పెద్దలు సోమవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సర్పంచ్‌లు పాయం శ్రీదేవి, సోడెం చిన్న గంగమ్మల ఆధ్వర్యంలో వాగులో ఇసుక గురించి ప్రత్యేక నిర్ణయం తీసుకున్నారు. ఇసుక రెండు పంచాయతీలకు సరిపోక పోవడం, ఇసుక తవ్వడం వలన నీరు ఇంకిపోయి మంచినీటి సమస్య ఏర్పడుతుంది. కావున రెండు పంచాయతీలు గుమ్మడవల్లి, కోయరంగాపురం గ్రామాల పరిధిలో మాత్రమే తోలుకోవాలని, ఇసుకను వేరే గ్రామాలకు తరలించకూడదని సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు నిర్ణయం తీసుకున్నారు.

## పేటలో 46వ కొబ్బరి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

*అశ్వారావుపేట అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త:*

స్థానిక రైతు వేదిక లో సోమవారం 46 వ కొబ్బరి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను కొబ్బరి అభివృద్ధి మండలి ఆద్వర్యంలో తెలంగాణ కొబ్బరి సాగు దారుల సంఘం పర్యవేక్షణలో ఈ సంఘం బాధ్యులు కొక్కెరపాటి పుల్లయ్య నేతృత్వంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సుంకవల్లి వీరభద్రరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఉద్యాన పంటల్లో పామాయిల్ కు ధీటుగా దీర్ఘకాలం ఆదాయం వచ్చేది కొబ్బరి సాగుతోనేఅని కొబ్బరి అభివృద్ధి మండలి డిప్యూటీ ౹డెరెక్టర్ జీవీ మంజునాథ్ రెడ్డి అన్నారు. కొబ్బరి అభివృద్ధి మండలిచే అమలు చేసే పథకాలను ఆయన వివరించారు. బోర్డ్ అందించే రాయితీలతో కొబ్బరి సాగు విస్తీర్ణం పెంచాలని పుల్లయ్య రైతులకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఏడీ రఘునాద్, ఏడీఏ పెంటేల రవికుమార్, వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ నీలిమ, హెచ్ఈఓ ఈశ్వర్, చిన్నంశెట్టి సత్యనారాయణ, తలశిల ప్రసాద్, తుమ్మ రాంబాబు తదితర రైతులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి

## జెండా పండుగను విజయవంతం చేయండి

వైరా టౌన్ జనవరి 12 (ప్రభాతవార్త)

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అదేశనుసారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యకులు నూతి సత్యనారయణ గౌడ్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జెండ పండుగ కార్యక్రమం ఇంటింటి కీ జెండ కట్టించే కర్యక్రమంలో భాగంగా వెర్తా మండలానికి ఇన్చార్జిగా నియమింపబడిన గుంటి భవాని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు



కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఇంటింటికి జెండా పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలంలోని ముఖ్య నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు ఈ యొక్క ఇంటింటికి జెండ కట్టించే కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది. ఈ కర్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ ఛైర్మెన్ బొర్ర రాజశేఖర్ వైరా మార్కెట్ కమిటి చైర్మన్ బోళ్ల గంగ రావు వైరా మున్సిపల్ మాజీ ఛైర్మన్ సూతకాని జైపాల్ వైరా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి వైరా పట్టణ అధ్యక్షులు ఎదునూరి సీతరాములు. కట్ల సంతోష్ పమ్మి ఆశోక్ పాలేటి నరసింహారావు రాజశేఖర్ షేక్ అన్వర్ పాష వీరంశెట్టి సీతరాములు యాత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌ను వైరాలోనే కొనసాగించాలి

.వైరా టౌన్ జనవరి 12 (ప్రభాతవార్త)

రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీల డిమాండ్వైరాలో గల మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని బోనకల్‌కు తరలించడానికి ప్రభుత్వం పూనుకోవడం సరైన చర్య కాదని, ఆ కార్యాలయాన్ని వైరాలోనే కొనసాగించాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి.వైరా లోని సిపిఎం కార్యాలయంలో చంత నిప్పు చలపతిరావు అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, బీఆర్ఎస్ మండల కార్యదర్శి బాణాల వెంకటేశ్వర్లు, వైరా టౌన్ అధ్యక్షులు మద్దెల రవి,టీడీపీ నాయకులు సురేందర్, మోత్కూరు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు.వైరా తల్లాడ, కొనిజర్ల, బోనకల్, మధిర, ఎర్రుపాలెం మండలాలకు కేంద్రంగా ఉన్న జంక్షన్ పట్టణమని, అలాంటి వైరాలోనే మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఉండటం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు అన్నారు. రైతులు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల రిజిస్ట్రేషన్ కోసం, డ్రైవింగ్ లైసెన్స్ పనుల కోసం బోనకల్‌కు వెళ్లాల్సి వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఉన్న వైరాలోనే మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధిర ఎమ్మెల్యేగా, ఉప ముఖ్యమంత్రి అయిన మల్లు భట్టి విక్రమార్క గారు బోనకల్‌లో అవసరమైతే సబ్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని, కానీ వైరాలో ఉన్న కార్యాలయాన్ని మాత్రం తరలించకూడదని సూచించారు.వైరాలోని మోటార్ వెహికల్ కార్యాలయాన్ని తరలించే ప్రయత్నం చేస్తే ప్రజల ఆగ్రహాన్ని ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ప్రాంతంలోని అన్ని మండలాల ప్రజలను సమీకరించి ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ తరఫున జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు లాల్ మహమ్మద్, టీడీపీ తరఫున శ్రీనివాసరావు, బీజేపీ తరఫున మనుబోలు వెంకటకృష్ణ, ఏదునూరు శ్రీను, , తోట నాగేశ్వరరావు, ఎస్.కె. నాగుల్ పాషా, కొంగర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సంతూర్ వారి సహకారంతో.. వైరా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సందడిగా సాగిన ముగ్గుల పోటీలు

వైరా టౌన్ జనవరి 12 (ప్రభాతవార్త )

వైరా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్,సంతూర్ డిస్ట్రిబ్యూటర్ వనమా వెంకటేష్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వైరా గాంధీ చౌక్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. అత్యధిక సంఖ్యలో 80 మంది మహిళలు విద్యార్థులు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు.సంక్రాంతి



సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే విధంగా రంగులతో ముగ్గులు వేశారు. వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వర రావు అధ్యక్షత వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎస్సై పుష్పాల రామారావు హాజరై మాట్లాడుతూ.సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగ అని..సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరాలకు కొనసాగించేందుకై వాటి విశిష్టతను చాటి చెప్పేందుకు ఇటువంటి ముగ్గులు పోటీలు నిర్వహించటం ఎంతో అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు.. సంతూర్ వారి సహకారంతో ఈ ముగ్గులు పోటీలు నిర్వహించడంతో కొంత ప్రత్యేకతను సంతరించుకుంది.. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి సంతూర్ సబ్బును అందిస్తూ.ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా సాగేందుకు కృషి చేశారు.ఈ ముగ్గులు పోటీల్లో మొదటి బహుమతి స్వప్న కు ట్రాలీ సూట్ కేసు, రెండో బహుమతి గుడిపుడి లీలావతి కు డిన్నర్ సెట్,మూడో బహుమతి మరో డిన్నర్ సెట్ ను టి.జానకి అందజేశారు . అంతేకాక 10 కన్సలేషన్ బహుమతులను నిర్వాహకులు అందించారు.డాక్టర్ పెరుమాళ్ళ ఆశాజ్యోతి, దంత వైద్యులు బత్తుల రాజేశ్వరి, ఉపాధ్యాయులు ఇంద్రాణి లు ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమ విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకలు శ్రీనివాసరావు ( వాసు)) ఆర్యవైశ్య మండల పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ దారా కృష్ణ, ఆర్యవైశ్య మహిళ విభాగం నాయకులు బొగ్గవరపు సునీత, అనుమోలు కృష్ణకుమారి వాసవి వనిత క్లబ్ మిట్టపల్లి మహాలక్ష్మి ్మ ఉపాధ్యక్షులు వనమా జ్యోతి వాసవి డైమండ్ క్లబ్ అధ్యక్షులు నంబూరు శ్రీనివాసరావు వనమా సూరి రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యబాబు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ గజ్జల కృష్ణమూర్తి మిట్టపల్లి రమణ కొల్లా రాంబాబు మిట్టపల్లి నాగేశ్వరరావు కొమిరిశెట్టి శ్రీధర్ కొనతాలపల్లి సుబ్బారావు వనమా చరిష్మా కొప్పురావురీ సుమంత్ ఎంద్రపుడి శంకర్ తెల్లాకుల సందీప్ వేముల కిషోర్ రాయల అన్నపూర్ణ రంగా సింహాద్రి సుగ్గల మాధవి వజినే పల్లి రవి , వజినేపల్లి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు..

# డిఏ విడుదల చేయడం పట్ల బొగ్గుల హర్షం

తల్లాడ, జనవరి 12, ప్రభాతవార్త



ఉద్యోగులు ఎప్పుడా అని ఎదురుచూస్తున్న డిఏను విడుదల చేస్తూ జీఓ ఇవ్వడం పట్ల తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకట్రామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జులై 2023 నుండి అమలుచేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల ఉద్యోగ సంఘాలకు సంక్రాంతి కానుకగా విడుదల చేసినట్లయిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి, రెవెన్యూ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.




# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు...

## వైరా ఇంచార్జ్ ఏసిపి వసుంధర యాదవ్

వైరా టౌన్ జనవరి 12. (ప్రభాతవార్త )



సంక్రాంతి పండగ సందర్భంగా కోడిపందాలు పేకాట జూదం వంటి అసంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వైరా ఇన్చార్జ్ ఏసిపి వసుంధర యాదవ్ అన్నారుసోమవారం ఏసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఏ సి పి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రజలు ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని పేకాట జూదం కోడిపందాలు వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు ఆర్థికంగా నష్టపోవద్దని కోరారు.ఈ కార్యకలాపాలు జరిగిన సమాచారాన్ని ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# మోతుకూరి పుల్లయ్య కుటుంబాన్ని తుమ్మల నాగేశ్వరరావు పరామర్శ.

ఏన్కూరు,జనవరి 12, ప్రభాతవార్త :

మండల పరిధిలోని రాజ లింగాల గ్రామానికి చెందిన మండల ప్రముఖులు.. మోతుకూరి పుల్లయ్య కుటుంబాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు.ఇటీవల మోతుకూరి పుల్లయ్య మృతి చెం దిన సంగతి తెలిసిందే.మోతుకూరి పుల్లయ్య సంతాప సభకు రాష్ట్ర వ్యవసా యశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హాజరయ్యారు.పుల్లయ్య కుటుంబా నికి ధైర్యం చెప్పి మోతుకూరి పుల్లయ్య చిత్ర పటానికి తుమ్మల నాగేశ్వరరా వు తోపాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమములో ఖమ్మం మేయర్ పి.నీరజ,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్షీ ్మనారాయణ,కాంగ్రెస్ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాంనాయక్,మోతుకూరి నారాయణరావు,మేడా ధర్మారావు,వాసిరెడ్డి నాగేశ్వర రావు,కొన కంచి రామకృష్ణ,తాళ్లూరి నవీన్,మాదినేని లెనిన్,గుగులోతు శోభన్‌నాయక్,యంత్రాతి సాయి,బానోతు రామారావు,సాయిలు నాగయ్య,వీరు నాయక్, కొంగర వీరయ్య,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పత్రాలు పంపిణి

తల్లాడ, జనవరి 12, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో గృహజ్యోతి పథకం క్రింద మంజూరైన సబ్సిడి పత్రాలను విద్యుత్ శాఖ ఏడిఏ కార్యాలయంలో ఏడిఈ ఎన్. సతీష్, ఏఈ రాయల ప్రసాద్ లబ్దిదారులకు సోమవారం అందజేశారు. ఆరు పథకాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 200 లోపు యూనిట్లు వస్తున్న లబ్దిదారులకు సంక్రాంతి కానుకగా ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్, సబ్ ఇంజనీర్ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర సంస్థకి ఇవ్వడాన్ని విరమించుచుకోవాలి...

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**

వేంసూర్, జనవరి 12, ప్రభాతవార్త:

మధ్యాహ్న భోజన పథకాన్ని గత 20 సంవత్సరాలకు పైగా కార్మికులు అనేక ఇబ్బందులు పడుతూ నిర్వహిస్తున్న కార్మికులను తొలగించి,ఇట్టి పథకాన్ని ప్రైవేటు సంస్థ అయిన అక్షయ పాత్ర సంస్థలుకు అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని,దీన్ని విరమించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు.ఆదినారాయణ డిమాండ్ చేశారు.వేంసూర్లో మధ్యాహ్న భోజన కార్మికులు ఎమ్మార్వో కార్యాలయం ముందు సోమవారం రోజు ఆందోళన నిర్వహించి,డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దండు.ఆదినారాయణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలకు పైగా వంటచేసి పిల్లలకు వండి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కనికరం చూపాలని,అక్షయపాత్రకి ఇచ్చేదాన్ని ఆపి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని,అదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా 10,000 రూపాయలు వేతనం చేయాలని,పిఎఫ్,ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,గ్యాస్,కోడిగుడ్లు నిత్యవసర సరుకులు ప్రభుత్వం సరిపడా చేయాలని,ఇంకా మధ్యాహ్న భోజనం కార్మికులకు రావలసిన పెండింగ్ బిల్లులు వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని,వారందరికీ పెండింగ్



బిల్లులు వేతనాలు వెంటనే చెల్లించాలని,డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకుంటామని వారికి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని దృష్టిలో పెట్టుకొని వారికి రావలసిన బిల్లులు చెల్లించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్.రంజాన్ బి,వేంసూరు మండల యూనియన్ అధ్యక్షులు మెట్టపల్లి సత్యవతి,కర్రి రాజమ్మ,సామ్రాజ్యం,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామలక్ష్మి ్ర,కిన్నెర మారయ్య, సాదు. సూరమ్మ, మల్లమ్మ, పుల్లమ్మ, కోటయ్య, కుమారి, తులసమ్మ, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.




## యువతకు స్ఫూర్తి ప్రదాత "స్వామి వివేకానంద"

**- జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి**

సత్తుపల్లి జనవరి 12 ప్రభాతవార్త:



యువతకు స్ఫూర్తి ప్రదాత, భారతదేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన స్వామివివేకానందుని జీవితం అందరికీ ఆదర్శప్రాయమని సత్తుపల్లి శాసనసభ్యురాలుడాక్టర్ మట్టా రాగమయిదయానంద్ అన్నారు. సోమవారం పట్టణ శివారులో గల వివేకానంద కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి ఆమె నివాళులు అర్పించారు.రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూలక్ష ్యం దిశగా కృషి చేస్తే విజయం తప్పని సరిగా వరిస్తుంది,నిజాయితీ, ధైర్యం, నమ్మకం, శ్రమ ఉంటే విజయం తప్పక వరిస్తుందని వివేకానంధుడు చేసిన బోధనలు ఎమ్మెల్యే గుర్తుచేశారు.స్వచంద సేవకులకు సత్కారం...స్వామి వివేకానంద 164 వ జయంతి ( జాతీయ యువజన దినోత్సవం ) పురస్కరించుకొని రామకృష్ణ సేవాసమితి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వచంద సంస్థల యువతను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించివారి సేవలను కొనియాడారుదు.సన్మానం పొందిన వారిలో యువభారత్ శక్తి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు క్రాంతి కుమార్, యువసేవ సమితి నిర్వాహకులు జొన్నలగడ్డ రాజు, ఉదయ్ కుమార్, సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్ ఉన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమ ఆనందబాబు, రామకృష్ణ సేవాసమితి నిర్వాహకులు చలగుళ్ల శ్రీనివాసరావు, గట్టి వాసు, చీకటి శ్రీనివాసరావు, చల్లగుల్ల అప్పారావు, పసుపులేటి నాగేశ్వరరావు, నాయుడు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ తదితర సంస్థల ప్రతినిధులు వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మహిళలు వేసిన ముగ్గులను వీక్షించిన ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి

కల్లూరు, జనవరి 12,ప్రభాతవార్త:

కల్లూరు పట్టణం, మార్కెట్ యార్డ్ లో, సంక్రాంతి పండుగ సందర్భంగా కల్లూరు పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జరిగిన సందర్భంగా సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి మహిళలు వేసిన ముగ్గులను వీక్షి ంచి, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి, ముగ్గులు పోటీలో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ పుట్టిన రోజు వేడుకలు కల్లూరు మండలం, కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మధ్య జరగ్గా డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. అనంతరం కల్లూరు మార్కెట్ యార్డ్ లో సంక్రాంతి పండగ సంబరాల్లో మహిళలతో కలిసి పాల్గొని భోగిమంట ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కల్లూరు ఎఎంసి ఛైర్మన్ భాగం నీరజ



ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండలం, కల్లూరు పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ యూత్, నాయకులు పాల్గొన్నారు..

## సరదాగా జరుపుకునే "సంక్రాంతి పండుగ"

**- ముగ్గుల పోటీలకు హాజరైన మహిళలు...**

**- విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే దంపతులు**

సత్తుపల్లి జనవరి 12 ప్రభాతవార్త :



సరదాల సంక్రాంతి మూడు రోజులు పాటు జరుపుకునే పండగకు కొత్త అల్లుళ్లు పిల్లలతో రకరకాల పిండి వంటలతో జరుపుకునే సంక్రాంతి సరదాల పండుగ సంతోషంగా ప్రజలందరూ జరుపుకోవాలని నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జేవిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం మహిళలకు ముగ్గురు పోటీలు నిర్వహించారు. పోటీలలో మహిళలు రంగురంగుల రంగవల్లిలతో వేసిన ముగ్గులు పలువురుని ఆకర్షించాయి. దాదాపు 150 మంది వరకు మహిళలు వివిధ రకాల పోటీలలోపాల్గొని, వివిధ రకాల రంగులతో ముగ్గులు వేయగా మహిళ విజేతలకు విలువైన ప్రథమ, ద్వితీయ, తృతీయ ,బహుమతులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు




డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలతోపాటు తగ్గాఫ్ వార్, కుర్చీలాట, లను మహిళకు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందున మహిళా విజేతలకు బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొన్న దాదాపు 70 మందికి పైగా మహిళలకు కన్సిలేషన్ బహుమతులను ఎమ్మెల్యే దంపతులు చేతుల మీదుగా మహిళలకు అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సరదాల సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయ బద్ధంగా ముగ్గుల పోటీలతోపాటు, వివిధ రకాల పోటీలు మహిళలకు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందని ఈ పోటీల్లో గెలుపు, ఓటములు, ఈజీగా తీసుకోవాలని ఈ సందర్భంగా మహిళలకు వారు సూచించారు. ఏఐసిసి నాయకురాలు, పార్లమెంట్ నెంబరు, శ్రీమతి ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా డిగ్రీ కళాశాల ఆవరణలో ఆమె చిత్రపటానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లుపూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు తినిపించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ ప్రముఖులు చల్లగుండ్లనరసింహారావు, దొడ్డ శ్రీనివాసరావు, గాదె చెన్నారావు, కమలపాషా, పింగళి శామ్యూల్, మానుకోట ప్రసాద్, కంటే నాగలక్ష్మి, మెప్మా ప్రసాద్ , మున్సిపల్ సిబ్బంది,తదితరులు హాజరయ్యారు.

## సమాజ సేవలో వార్తాపత్రిక...

**- వార్త క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే...**

సత్తుపల్లి జనవరి 12 ప్రభాతవార్త:

సమాజంలో వార్తాపత్రిక తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఎమ్మెల్యే డాక్టర్ పట్టా రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. వార్త జాతీయ దినపత్రిక2026 కేలండర్ను జేవిఆర్ డిగ్రీ కళాశాలలోని మహిళలకు ఏర్పాటుచేసిన సంక్రాంతి ముగ్గుల పండుగ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే దంపతులు ఆవిష్కరించారు. సమాజంలోని నిజాలను నిర్భయంగా రాస్తూ పత్రిక రంగంలోతన కంటూ వార్త ప్రత్యేకస్థానంసంపాదించుకున్నది ఎమ్మెల్యే దంపతులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ దోమఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ తోట సుజులా రాణి, కాంగ్రెస్ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు, దొడ్డ శ్రీనివాసరావు,గాదె చెన్నారావు, ఎండి కమల్ పాషా , పింగళి శామ్యూల్, మొరిశెట్టి సాంబశివరావు, మానుకోట ప్రసాదు, సత్తుపల్లి ఆర్సి ఇన్చార్జి చక్రపు త్రిమూర్తులు, పలువురు హాజరైయ్యారు.



## కంటికి అడ్డుగా కణితి....

పెనుబల్లి, జనవరి 12, ప్రభాతవార్త:

కంటికి అడ్డుగా కణితి ఉండటంతో చిన్నారి నరకం చూస్తుంది. పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామానికి చెందిన కంచు నాగరాజు, తిరుపతమ్మ దంపతులు కూలి చేసుకుంటూ జీవిస్తున్నారు. వారికి నాలుగేండ్ల పాప వర్షిణి ఉండగా పాప పాప వయసుతోపాటు ఒక కంటి పక్కన కణితి కూడా పెరుగుతూ వచ్చింది. మందులు వాడినప్పటికి కణితి తగ్గకపోవడం తో ఆపరేషన్ చేయాలనీ



దానికి 5 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. కూలి చేసుకుని జీవించే వాళ్ళ దగ్గర డబ్బులు లేకపోవడంతో గ్రామంలో దాతలను ఆశ్రయించారు. గ్రామం లో కొంతమంది యువత కలిసి 66 వేల రూపాయలు జమ చేసి మండల కాంగ్రెస్ నాయకుడు అలుగోజు చిన్న నరసింహ స్వామి ద్వారా సోమవారం నగదు అందజేశారు. ఎవరైనా దాతలు సాయం చేయాలనుకుంటే 9553095875 ఫోన్ పే నెంబర్ కు నగదు పంపగలరని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# స్వామి వివేకానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

### మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడి

*నేలకొండపల్లి జనవరి 12 ప్రభాతవార్త:*

స్వామి వివేకానంద జీవితంను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా మంచి మార్గం లో నడవాలని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం చెర్వుమాదారం గ్రామం నందు



స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ భారతదేశాన్ని, హిందూ తత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప యోగి, సంస్కర్త, ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానంద అని ఆయన చెప్పారు. స్వామి వివేకానంద జీవితం దేశభక్తి, సేవ, ఉన్నతమైన ఆలోచనలకు నిదర్శనమని చెప్పారు. చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మికత పై ఆసక్తి, ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉండేవారని స్వామి వివేకానంద జీవిత చరిత్ర చెపుతుందని అన్నారుస్వామి వివేకానంద జీవితం, బోధనలు నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల నాయకులు గెల్లా చక్రపాణి, సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, గెల్లా నాగసాయి, జెల్లా సురేష్, కొదమగండ్ల స్వామిదాస్, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మయ్యను పరామర్శించిన బిజెపి పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్

*నేలకొండపల్లి జనవరి 12 ప్రభాతవార్త:*

ఇటీవల మాతృవియోగానికి గురైన నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్యను సోమవారం ముజ్జుగూడెం గ్రామంలోని



నివాసంలో బిజెపి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్, పార్టీ అభ్యర్థి నున్నా రవికుమార్ పరామర్శించారు. తొలుత మృతురాలు అచ్చమ్మ చిత్రపటం వద్ద ఆయన పూలుజల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఉన్నం బ్రహ్మయ్య కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లబోయిన గోవిందరావు, బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు మొహియుద్దీన్, యువమోర్చా నాయకులు సురేష్ పాల్గొన్నారు.

# శర వేగంగా బౌద్ధక్షేత్రం పనులు పూర్తి చేస్తాం

### ఎక్కడా ఆనవాళ్ల ను చెడగొట్టే చర్యలు చేపట్టం

### పురావస్తు డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్ వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:*

బౌద్ధక్షేత్రం లో జరుగుతున్న పనులను అనుకున్న సమయానికి శరవేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్ వెల్లడించారు. నేలకొండపల్లి సమీపం లోని బౌద్ధక్షేత్రం వద్ద జరుగుతున్న పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఇటీవల బౌద్ధ క్షేత్రం వద్ద జరుగుతున్న త్రవ్వకాల పనులలో



బయటపడ్డ మట్టి కుండను ఆయన పరిశీలించి, వాటిని బయటకు తీసేందుకు సిబ్బంది కి పలు సూచనలు చేశారు. కుండలో లభించిన మట్టి ప్రమిదలను ఇతర వస్తువులను పురావస్తుశాఖ ఆధ్వర్యంలో భద్రపరచేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ చరిత్ర కలిగిన బౌద్ధక్షేత్రం వద్ద లభించే వస్తువులను భద్రపరుస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న పనుల వలన ఎక్కడా కూడ ఏమాత్రంఆనవాళ్ల కు నష్టం లేకుండా తగిన జాగ్రత్తలతో పనులు చేస్తున్నట్లు చెప్పారు. పురాతనంగా ఉన్నట్లుగానే దొరికిన ఆధారాల మేరకు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. సమావేశాలు నిర్వహించేలా ఉన్న ఆనవాళ్లు, యాగశాలలు అన్ని కూడ అదే రూపంలో నిర్మించనున్నట్లు తెలిపారు. గతంలో పని చేసిన వారి సలహాలు కూడ తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ పనులను మరో నెల రోజులలో పూర్తి చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మరి కొద్ది రోజులలో రాష్ట్ర రెవేన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పురావస్తుశాఖ డైరెక్టర్ లు సందర్శించే విధంగా కార్యచరణను రూపొందించినట్లు చెప్పారు. వారు పరిశీలన అనంతరం వారి అమోదం మేరకు పనులు వెంటనే పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖఇంజినీర్ లు నర్సింగ్ నాయర్, శంకర్, సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# లేబర్ కోడ్ లతో కార్మికుల బతుకు భద్రతకు ముప్పు

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:*

కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల చట్టంతో కార్మికుల జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు వారి బతుకు భద్రతకు తీవ్రమైన ముప్పు ముంచుకొస్తున్నదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణు ఆందోళన వ్యక్తం చేశారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా



చేపట్టిన ప్రచార జీపుజాత నేలకొండపల్లి, మోటాపురం, చెన్నారం, అనాసాగరం గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ నందు సిఐటియు మండల కార్యదర్శి పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తుమ్మ విష్ణు మాట్లాడుతూ అనేక ఏళ్లుగా కార్మిక లోకం జరిపిన ఉద్యమాల ఫలితంగా 29 కార్మిక చట్టాలను ప్రభుత్వాలు రూపొందించాయన్నారు. వాటి స్థానంలో నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 గంటల పని విధానంతో కార్మికుల శ్రమను దోచేలా లేబర్ కోడ్ గా మార్చి కార్మికుల జీవితాలను నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్థ విధానాలను కార్మికులు అందరూ ఐక్యంగా తిప్పికొట్టేందుకు చైతన్యవంతం కావాలని పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 19న ఖమ్మంలో జరిగే సభలో కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజానీకం అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ జీపు జాత ప్రచారంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నంద్ర ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు ఎస్కే. బషీరుద్దీన్, పగిడికత్తుల నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పెదపాక మల్లేశ్వరరావు, కార్యదర్శి దుగ్గి నరసింహారావు, ఎస్కే మహీముద్, అనాసాగరం సర్పంచ్ బొడ్డు రాంబాబు, సామల మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి...

### వీక్షకులను ఆకట్టుకునేలా సంక్రాంతి ముగ్గుల పోటీలు...

### రాష్ట్ర రెవిన్యూ,గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

*ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాతవార్త*

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని రాష్ట్ర రెవిన్యూ,గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండాలోని సాయిప్రభాత్ నగర్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీలను ఎంపీ రఘురాం రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి కుటుంబ సమేతంగా తిలకించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ...సంక్రాంతి సందర్భంగా సిరి సంపదలతో,అష్ట ఐశ్వర్యాలతో ప్రజలు నవ్వుతూ సంతోషంగా ఉండాలని మంత్రి ఆకాంక్షి ంచారు.ముగ్గుల పోటీల్లో 840 మంది మహిళలుపాల్గొన్నారని ప్రతి ముగ్గు ఒకదానిని మించి ఇంకోటి అద్భుతంగా ఉన్నాయని మంత్రి ప్రశంసించారు.రోడ్డు భద్రత,ఆడపిల్లల రక్షణ,రైతు సంక్షేమం విషయంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అందరికి తెలియజేసేలా మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయని అన్నారు.సంక్రాంతి పండుగ అంటేనే మహిళలకుచాలా సంతోషం కలుగుతుందన్నారు. ముగ్గుల పోటీ





కార్యక్రమానికి జడ్జిలుగా వ్యవహరించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ నిస్వార్థంగా ముగ్గుల పోటీలలోవిజేతలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ...వినూత్న మైన ముగ్గులతో మహిళలు పోటీల్లో పాల్గొన్నారన్నారు.సేవ్ ది గర్ల్ చైల్డ్,త్రాగి వాహనాలు నడుపడం, రోడ్డు భద్రత నియమాలను పాటించడం,ఆర్మీ,దేశ చిత్రపటం మొదలగు వైవిధ్యమైన కాన్సెప్ట్ లతో ముగ్గులు వేసిన మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.అనంతరం ముగ్గులపోటీల్లో విజేతలకు మంత్రి పొంగులేటి,ఎంపీ రఘురాంరెడ్డిల చేతులమీదుగా12 బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి లక్ష్మీ ప్రసన్న,రూ.30 వేలు,రెండవ బహుమతి ఎన్.విజయ,రూ.25 వేలు,మూడవ బహుమతి కే.నిర్మల రూ.20 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ హరినాథ్ బాబు,మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి,తహసీల్దార్ రాంప్రసాద్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి,నాయకులు మద్ది మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రసాయనాలు కుమ్మరిస్తుండ్రు.

**పెరుగుతున్న రసాయన ఎరువుల వినియోగం.**

**భూమికి ఆరోగ్యం..మనిషికి దీర్ఘాయుష్షు మన పూర్వీకులు భూమిని..**

**రైతులకు భారంగా మారిన పెట్టుబడి వ్యయం.**

**అత్యాధునిక టెక్నాలజీ..ఆయుష్షును హరిస్తున్న రసాయన ఎరువుల వాడకం.**

**మందులు లేనిదే..వ్యవసాయం లేదు..తినేదంతా విషమే.**

**మానవాళి మనుగడకు పెను సవాల్!**

*.ఏన్కూరు,జనవరి 12, ప్రభాతవార్త :*

అధిక దిగుబడి సాధించేందుకు రైతులు విరివిరిగా ఎరువులు వాడుతున్నారు.పశువుల పేడ..గొర్లు..మేకల ఎరువు..వర్మ కంపోస్ట్..వానపాముల ఎరువులు తదితర సహజ ఎరువులు వాడడంతో రోజురోజుకు భూసారం తగ్గుతుంది.మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం..నేల సహజ స్వరూపాన్ని మార్చేస్తోంది.మట్టి పరీక్షలు చేయిస్తే ఏ ఎరువులు ఎంత మేర వాడాలనే లెక్క ఉంటుంది.ఒకప్పుడు మన పూర్వీకులు వ్యవసాయ క్షేత్రాలు పచ్చదనంతో..పశు సంపదతో పల్లెలన్నీ కళకళలాడేవి.పొద్దున్నే లేస్తే పశువుల అడుగులు..వాటి పేడ వాసన పొలాలకు జీవం పోసేవి..భూమిని తల్లిగా భావించి దాని ఆరోగ్యానికి ఎలాంటి హాని చేయకుండా..కేవలం పశువుల ఎరువులు.. సేంద్రియ వ్యర్థాలతో సాగు చేసేవారు.పంటకు ఎలాంటి మందులు లేకుండా పండేవి.నేడు ఆదృశ్యం కనుమరుగై..పొలాల గట్ల వెంబడి రసాయన డబ్బా లు..వాటి ఘాటు వాసనతో రాజ్యమేలుతుంది..మందులు లేనిదే వ్య వసా యం లేదు..తినేదంతా విషమే..అన్న భయంకరమైన మాటలు నేడు వాస్తవా లుగా మారాయి.ఈ మార్పు కేవలం సాగు పద్ధతులనే కాదు..మన ఆరోగ్యం.. ఆహార భద్రత..రాబోయే తరాల భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.పెరుగుతున్న రసాయన ఎరువుల వినియోగం..భూమికి ఆరోగ్యం..మనిషికి దీర్ఘాయుష్షు..మన పూర్వీకులు భూమిని తల్లిగా పూజించారు.పశువుల ఎరువులు..ఆకు..అలములు..సేంద్రీయ వ్యర్థాలు వం టివి భూమికి సహజ పోషకాలుగా మారి..నేలను సారవంతం చేసేవి.పంటల కు ఎలాంటి రసాయన ఎరువులు..పురుగు మందులు వాడేవారు కాదు.వేప పొగాకు..ఇతర ఆకులతో చేసిన సహజ కషాయాలు..ఇతర పద్ధతులతో చీడ పీడలను దూరం చేసేవి.భూ మిలో సూక్ష్మ జీవులు..వాన పాములు..సమృద్ధి గా ఉండి..నేల సజీవంగా ఉండేది.ఫలితంగా పండిన ప్రతి పంట గింజ..ప్రతి కాయ..ప్రతిపండు అద్భుతమైన రుచి..అపారమైన పోషకాలతో నిండి ఉండేవి.ఆనాటి ప్రజలు బలమైన శరీరాలతో..సహజ రోగ నిరోధక శక్తితో..దీర్ఘాయు ష్షుతో జీవించడానికి ఈ స్వచ్ఛమైన ఆహారం ఒక ప్రధాన కారణం.ఇది కేవలం ఆహారం కాదు..అది ఆరోగ్యం..ఆయుష్షు కూడా.మన ప్లేటులో నిండా విషమేనా?ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మన జీవితాన్ని సులభతరం చేస్తుంది.క్షణాల లో పనులు పూర్తవుతున్నాయి.అయితే ఈ వేగం వెనక మన ఆరోగ్యాన్ని క బలిస్తున్న ఓనిగూడ ప్రమాదం కల్తీ ఆహారము మార్కెట్లో లభ్యమయ్యే ప్రతి తినే ఆహారము కల్తీమయంగా మారి..మానవ ఆయుష్షును గణనీయంగా త గ్గిస్తుంది.ఈ విష పదార్థములను నిరంతరం తీసుకోవడం వల్ల క్యాన్సర్..కిడ్నీ సమస్యలు..కాలేయవ్యాధులు..నరాల సంబంధిత సమస్యలు..వయసుతో సంబంధం లేకుండా హార్ట్ టాకులు..సంతానలేమి వంటి అనేక దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి.దీంతో వయసుతో సంబంధం లేకుండా వివిధ రోగాల బారిన పడుతున్నారు.మనం తినే ఆహారం నిజంగానే మన ఆరోగ్యానికి శత్రువుగా మారిందా? అన్న ప్రతి ప్రశ్న ప్రతి ఒక్కరిని కలవర పెడు తుంది.రసాయన రహితం పంటలు ప్రోత్సహిస్తే మేలు..స్థానికంగా..రైతులు రసాయన రహితంగా పండించే పంటలను ప్రోత్సహించ డం ద్వా రా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.రేపటి తరానికి మనం స్వచ్ఛమైన గాలి..నీరు..ముఖ్యంగా విష రహిత ఆహారాన్ని అందించాల్సిన నైతిక బాధ్య త మనపై ఉంది.ఈ స వాలును స్వీకరించకపోతే..భవిష్యత్తు జనరేషన్ మన ల్ని క్షమించదు.మనం తినే ప్రతి మెతుకు..మన ఆరోగ్యాన్ని..మన భూమి ఆ రోగ్యాన్ని ప్రతిబింబిస్తుందని గుర్తుంచుకుందాం.మన పిల్లలకు మనము ఎలా ౦టి భూమిని..ఎలాంటిఆహారాన్ని వారసత్వంగా ఇవ్వాలనుకుంటున్నాము? అనేది ఈక్షణంలో మనం వేసుకోవలసిన అతి ముఖ్యమైన ప్రశ్న..ఇది కేవలం వ్యవసాయ సమస్య కాదు..మానవాళి మనుగడకు సంబంధించిన సవాలు..ఈ సవాలును స్వీకరించి..స్వచ్ఛమైన ఆహార భవిష్యత్తు వైపు అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైంది.



## రాజలింగాలలో మన ఊరు..మన బలగం..

### ఆత్మీయ సమ్మేళనం రాజ లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ ధనసరి నవీన్ కు సన్మానం.

*ఏన్కూరు,జనవరి 12, ప్రభాతవార్త :*

మన ఊరు..మన బలగం..ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని మండల పరిధి లోని రాజ లింగాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు.రాజలింగాల ఎస్.సి కాలనీ ఉద్యోగులు..కుటుంబాల కలయిక సన్మాన కార్యక్రమానికి గ్రామపంచా యతీ సర్పంచ్ దనసరి నవీన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ ధనసరి నవీన్ మాట్లాడుతూ..రాజలింగాల గ్రామ ములో ఇప్పటి వరకు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించిన దాఖ లాలు లేవని..ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే ప్రథమం అని ఆ యన అన్నారు.రాజలింగాల గ్రామంలో ఆత్మీయ సమ్మేళనం పేరుతో గ్రామా ల్లో పుట్టి పెరిగిన ప్రతి ఒక్కరిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి ఘనంగా స న్మానించడం గొప్ప విషయమని ఆయన అన్నారు.గ్రామంలో పుట్టి పెరిగిన పి ల్లలు..ఉన్నత స్థానంలో ఉన్న విద్యార్థులను రాజలింగాల ఎస్.సి కాలనీ వా సులు సన్మానించడం చాలా గొప్ప విషయం అని..ఈ గ్రామానికి వారు ఆదర్శ వంతులనీ ఆయన కొనియాడారు.ఈ గ్రామంలో 15 కుటుంబాలు కలసి ఆ త్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు.ఉద్యోగస్తులను..ఉన్న త విద్యను అభ్యసించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.రాజలింగా ల గ్రామం నుండి ఎస్సీ కాలనీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని శ్రీజ బొడ్డును శాలువతో ఘనంగా సన్మానించారు.ఇంటర్మీడియట్ మొదటి సంవ త్సరంలో అత్యధిక మార్కులు సాధించిన వెన్నెలను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.వీరితోపాటు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న హెడ్ కాని స్టేబుల్ బోర్డు రఘు..కండక్టర్ బొడ్డు గోపాల్ రావు..కిన్నెర.ఆనందరావు..జైలు కానిస్టే బుల్ బొడ్డు నరసింహారావులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అదే విధంగా రాజలింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ ధనసరి నవీన్ కు శాలువా లతో సన్మానించి..పుష్పగుచ్చం అందజేశారు.ఈ కార్యక్రమములో ఈటె నాగ య్య,మన ఊరు మన బలగం టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ శత వసంతాల సభకు తరలి రండి

### సిపిఐ నేత పుచ్చకాయల

*కారేపల్లి జనవరి 12 ప్రభాతవార్త*

శతవసంతాలు పూర్తి చేసుకున్న బడుగు బలహీన వర్గాల ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ మండల నాయకులు పుచ్చకాయల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు సోమవారం మండల కేంద్రం కారేపల్లి లో మాట్లాడుతూ ...సిపిఐ శతవసంతాల ముగింపు బహిరంగ సభ జనవరి 18వ ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగుతున్న నేపథ్యంలో బహిరంగ సభ ను విజయవంతం చేయాలని కోరారు 1925 కాన్పూర్లో ఆవిర్భవి నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ నే అన్నారు పేదలు బడుగు బలహీన వర్గాలు అండగా నిలుస్తూ విద్యార్థి యువజన కార్మిక రైతు ప్రజా కళాకారులను సంఘాలను నిర్మించి ప్రజలను చైతన్యపరిచిన పార్టీ సిపిఐ ని అన్నారు . ఈ సభను విజయవంతం చేసేందుకు కారేపల్లి మండల పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది కార్యకర్తలు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాల్సిందిగా శ్రీనివాసరావు కోరారు.లక్షలాది ఎకరాలు పేదలకు పంచి పోరాటాలకు అంకురార్పణ చేసిన పార్టీ సిపిఐ ని అన్నారు



## యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకే ఆటల పోటీలు

### టేకులగూడెం లో క్రికెట్, వాలీబాల్ మ్యాచ్ లు ప్రారంభం;; టేకులగూడెం సర్పంచ్ సందీప్

*కారేపల్లి జనవరి 12 ప్రభాతవార్త*

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకే గ్రామీణ స్థాయిలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు టేకులగూడెం గ్రామ సర్పంచ్ గుమ్మడి సందీప్ అన్నారు. సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో సోమవారం గ్రామస్థాయి



క్రికెట్ వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా యువతను ఉత్సాహ పరుస్తూ వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు క్రీడల వలన మానసిక ఉత్సాహం,ఉల్లాసం,శారీరిక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, స్నేహభావం, ఒత్తిడి తగ్గడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ బిక్కసాని భాస్కరరావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గుగులోతు తేజ నాయక్ పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ మండల నాయకులు పులకాని సత్తిరెడ్డి, వడ్డే వెంకటేశ్వర్లు, గుమ్మడి ఎర్రయ్య గ్రామ క్రీడాకారులు కనకరాజు ప్రకాష్ జోగ రవి పాయం కృష్ణ పాయం రవి మూతి మధు గుమ్మడి కిరణ్ పాయం కళ్యాణ్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

*కారేపల్లి జనవరి 12 ప్రభాతవార్త*

సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కును సింగరేణి మండలంపేరుపల్లి గ్రామానికి చెందిన కాశ బోయిన ప్రమీల కి సోమవారం పంపిణీ చేశారు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సిఫార్సు తో మంజూరైన ముఖ్య మంత్రి సహాయ నీది కి సంబందించిన 37,500రూపాయల చెక్కును పేరుపల్లి గ్రామం లో బీసీ సెల్ మండల అధ్యక్షులు బోల్ల రమేష్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బచ్చలకూరి ఉపేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు అల్లెం సంపత్ పాల్గొన్నారు.



## రెవిన్యూమంత్రి ఇలాకాలో అద్దె భవనంలో తహసిల్దార్ కార్యాలయం.!

**కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు...**

**తక్షణమే సొంత భవనం మంజూరు చేయాలని ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు.**

*తిరుమలాయపాలెం, జనవరి 12(ప్రభాత వార్త)*

మంత్రి పొంగులేటి నియోజకవర్గం పాలేరులోని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం అరకొర వసతులతో అద్దె భవనంలో నడుస్తుందని, నిత్యం పదుల సంఖ్యలో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజానీకానికి కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్



కార్యాలయం సోమవారం జరిగిన ప్రజావాణి మండల పరిధిలోని సుద్దవాగు తండా సర్పంచ్ బానోత్ రవి(ఆర్మీ రవి)పిర్యాదు చేశారు. స్వయాన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నియోజకవర్గం తిరుమలాయపాలెం లోనే రెవెన్యూ కార్యాలయం లేకా అద్దె భవనంలో ఉండటం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిరక్ష ్యంల్లి స్పష్టంగా అగపడుతుందన్నారు. ప్రస్తుత రెవెన్యూ కార్యాలయం వద్ద సరైన పార్కింగ్ సౌలభ్యం, టాయిలెట్ సౌకర్యం లేక, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే సొంత భవనం మంజూరు చేయాలని, ఈ ప్రభుత్వ పెద్దలు చెప్పేది కొండంత చేసేది గోరంతనే అనేందుకు ఈ వసతులు లేమీతో నడుస్తున్న తహసిల్దార్ కార్యాలమే నిదర్శనం అని వారు అన్నారు. తక్షణమే కలెక్టర్ ప్రభుత్వపెద్దలు చొరవ చూపి శాశ్వత భవనం ఏర్పాటుచేయాలనీ ప్రజలకు కనీస వసతులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 14న వేణుగోపాల స్వామి ఆలయంలో శాంతికల్యాణం

*దమ్మపేట, జనవరి 12 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేట గ్రామంలో వేంచేసి ఉన్న అతి పురాతనమైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ఈనెల 14 బుధవారం నాడు భోగి పండుగ సందర్భంగా ఉదయం 10 గంటల నుండి శ్రీ గోదా రంగనాథులు, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవమును అంగరంగవైపుగా నిర్వహించనున్నారు. కావున భక్తులందరూ విరివిగా విచ్చేసి స్వామివార్లను అమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం కమిటీ కోరింది.

## ప్రతీ రైతు రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

*దమ్మపేట, జనవరి 12 ప్రభాతవార్త:*

వ్యవసాయ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను తప్పనిసరిగా సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా కానీ అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రాల ద్వారా గాని తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. సోమవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కేంద్ర ప్రభుత్వా పథకాలకు ఎటువంటి ఆటంకం లేకుండా అమలు చేయడం జరుగుతుందని కావున ప్రతి ఒక్క రైతు కూడా రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోలని అన్నారు. అదేవిధంగా మండలంలో యూరియా 2000బస్తాలు విశాల సహకార సంఘం దమ్మపేట నందు ఉన్నాయని వీటిని ప్రతిరోజు రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కావున మండలంలో ఎటువంటి యూరియా, ఇతర ఎరువుల కొరత లేదని అదేవిధంగా యూరియా తగినంత మోతాదులనే రైతులు వాడవల్సిందిగా కోరారు.

## ఊటూ్కరులో సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో రహదారి శుభ్రం

*కామేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ఊటూ్కరు గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను సోమవారం జేసీబీ స హాయంతో





తొలగించారు. సర్పంచ్ ఈసం హనుమంతరావు, ఉప సర్పంచ్ కర్నాటి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. పరిశుభ్రతే ప్రగ తికి నాంది అని, గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్న ట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. కాగా రహదారిపై మొక్కలు తొలగించడంతో వా హనదారులకు ఇబ్బందులు తొలగిపోయాయి. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు, రైతులు, పంచాయతీ సిబ్బం ది ఏపూరి ఉపేందర్ రావు, పోలేపల్లి వెంకటేశ్వర్లు, కొత్తపెల్లి వెంకటేశ్వర్లు తదిత రులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్లలో వెలుగులు నింపిన గృహజ్యోతి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:*

పేదల ఇళ్లలో వెలుగులు నింపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం ను అమలు చేస్తోందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. సోమవారం కొత్తకొత్తూరు గ్రామం నందు వల్లాల కవిత అనే లబ్దిదారులకు ఉచిత విద్యుత్ మంజూరు పత్రంను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదలకు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లు చెప్పారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వంకు ఉన్న దృడమైన నిబద్ధతకు ఈ పథకం నిదర్శమని అన్నారు. వ్యవసాయ రంగంను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతీ ఇంటా వెలుగులు నింపాలనే లక్ష ్యంతోనే ప్రభుత్వం ఉచిత విద్యుత్ ను అందిస్తున్నదని ఆయన చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో పాలేరు నియోజవర్గంలో అభివృద్ధితో పాటు పలు సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త కొత్తూరు గ్రామ సర్పంచ్ మాలోత్ కళావతి, ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, విద్యుత్ ఏఈ రవి, పంచాయతీ కార్యదర్శి రవి, పైనంపల్లి సొసైటీ మాజీ చైర్మన్ నల్లాని మల్లిఖార్జున రావు, సిబ్బంది రమేష్, సతీష్, సురేష్ పాల్గొన్నారు.



## తక్షణమే నీళ్ళు విడుదల చేసి పంటలను కాపాడాలి

*తల్లాడ, జనవరి 12, ప్రభాతవార్త*

తెలగారం మైనర్‌కు నీళ్ళు రాకపోవడంతో దిగువ పొలాలు ఎండిపోతున్నాయని ఇరిగేషన్ అధికారులు తక్షణమే నీళ్ళు విడుదల చేసి



పంటలను కాపాడాలని ఆయకట్టు రైతులు పంట పొలాల వద్ద సోమవారం ఆందోళన చేశారు. రాత్రి సమయంలో నీళ్ళు విడుదల చేసి పగలు నిలిపివేయడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని నీళ్ళు లేక పొలాలు నోళ్ళు తెరుచుకుంటున్నాయని రైతులు కంట తడి పెట్టారు. ఇరిగేషన్ అధికారుల వద్దకు వెళ్ళినా పట్టించుకోవడం లేదని కౌలు రైతు ఎముకపాటి హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే పంట పొలాలను సందర్శించి నీళ్ళు విడుదల చేయాలని రైతులు కోరారు.

## రైతులు తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ లో పేరు నమోదు చేసుకోవాలి సర్పంచ్ బాలు నాయక్

*నరసింహుల పేట జనవరి 12 ప్రభాత వార్త*

రైతులందరూ తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు సాగు చేసిన పంటల వివరాలు రైతు రిజిస్ట్రేషన్ లో పేర్లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వంతలడ పల సర్పంచ్ మాలోత్ బాలు నాయక్ అన్నారు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రైతుల పంటల వివరాల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలు రైతులు పండించిన పంటలు మార్కెటింగ్ కోసం ప్రభుత్వం నుండి వచ్చే రైతు సంక్షేమ పథకాల కోసం తప్పనిసరిగా రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో వినయ్ కుమార్ జిపిఓ రాధిక రైతులు రాములు నవీన్ సైదా చారి మంగ్య హేమ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుడి జీవితం యువతకు ఆదర్శం

*ఇనుగుర్తి, జనవరి 12, ప్రభాతవా*

ప్రపంచ మార్గదర్శకులు స్వామి వివేకానందుని జయంతి వేడుకలు ఇనుగుర్తి మండల కేంద్రంలో, అయ్యగారిపల్లి గ్రామంలో యువసేన యూత్, ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇనుగుర్తి, అయ్యగారిపల్లి గ్రామాల సర్పంచులు, తమ్మడపల్లి కుమార్, మలిశెట్టి శోభన్ వేడుకల్లో పాల్గొని వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలలోని శక్తియుక్తులను తట్టి మేల్కొని లేపిన గొప్ప చైతన్య శీలి స్వామి వివేకానంద అని అన్నారు. భారతదేశంలో పాటు ప్రపంచ దేశాలను జాగృతం చేసిన తాత్వికుడు, మేధావి వివేకానందుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొంతం జ్యోతి వెంకన్న, దిశ కమిటీ సభ్యులు బాబురావు, యువసేన యూత్ అధ్యక్షులు ఉప్పు నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న, మాజీ సర్పంచి దార్ల రామ్మూర్తి, ఓసీ సంఘం మండల అద్యక్షుడు బొబ్బిలి మహేందర్ రెడ్డి, బిజేపీ మండల అద్యక్షుడు దుంపల సందీప్, కొలిపాక నారాయణ, వార్డు సభ్యులు వేముల శ్రీను, గోపందాస్ కృష్ణ, గుజ్జునూరి శ్రీకాంత్, బూర ఇస్తారి, నద్దునూరి ప్రశాంత్, పప్పుల వెంకన్న, డా,, వెంకటేశ్వర్లు, మలిశెట్టి మహేష్, చీకటి స్టాలిన్, బాలు, సంపత్, మార్క నరేష్ , ప్రదీప్, దేవేందర్, హర్షవర్ధన్, సుమన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వివేకానందుడి జీవితం యువతకు ఆదర్శం

*ఇనుగుర్తి, జనవరి 12, ప్రభాతవా*

ప్రపంచ మార్గదర్శకులు స్వామి వివేకానందుని జయంతి వేడుకలు ఇనుగుర్తి మండల కేంద్రంలో, అయ్యగారిపల్లి గ్రామంలో యువసేన యూత్, ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇనుగుర్తి, అయ్యగారిపల్లి గ్రామాల సర్పంచులు, తమ్మడపల్లి కుమార్, మలిశెట్టి శోభన్ వేడుకల్లో పాల్గొని వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలలోని శక్తియుక్తులను తట్టి మేల్కొని లేపిన గొప్ప చైతన్య శీలి స్వామి వివేకానంద అని అన్నారు. భారతదేశంలో పాటు ప్రపంచ దేశాలను జాగృతం చేసిన తాత్వికుడు, మేధావి వివేకానందుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొంతం జ్యోతి వెంకన్న, దిశ కమిటీ సభ్యులు బాబురావు, యువసేన యూత్ అధ్యక్షులు ఉప్పు నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న, మాజీ సర్పంచి దార్ల రామ్మూర్తి, ఓసీ సంఘం మండల అద్యక్షుడు బొబ్బిలి మహేందర్ రెడ్డి, బిజేపీ మండల అద్యక్షుడు దుంపల సందీప్, కొలిపాక నారాయణ, వార్డు సభ్యులు వేముల శ్రీను, గోపందాస్ కృష్ణ, గుజ్జునూరి శ్రీకాంత్, బూర ఇస్తారి, నద్దునూరి ప్రశాంత్, పప్పుల వెంకన్న, డా,, వెంకటేశ్వర్లు, మలిశెట్టి మహేష్, చీకటి స్టాలిన్, బాలు, సంపత్, , పాల్గొన్నారు.

## ప్రజల చెంతకు సర్పంచ్: పొలంలో నాట్లు వేస్తూ సమస్యల పరిశీలన

ములకలపల్లి జనవరి 12 ప్రభాతవార్త :



జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్ వినూత్నంగా 'హలో శుభోదయం' కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నేరుగాతెలుసుకుంటున్నారు.సోమవారం నర్సాపురం గ్రామంలో పర్యటించిన ఆయన, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమయ్యారు.

**- కూలీలతో కలిసి వరి నాట్లు**

నర్సాపురం పర్యటనకు వెళ్తున్న క్రమంలో, దారి మధ్యలో పొలాల్లో వరి నాట్లు వేస్తున్న కూలీలను చూసి సర్పంచ్ తన వాహనాన్ని ఆపారు. నేరుగా



పొలంలోకి దిగి, రైతు కూలీలతో కలిసి వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను, వ్యవసాయ పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధి స్వయంగా పొలంలోకి దిగడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం, రాజపురం గ్రామ యువత విన్నపం మేరకు సర్పంచ్ కుంజా వినోద్ వారికి వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. యువత క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామాల అభివృద్ధికి, యువత సంక్షేమానికి తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట వార్డు మెంబర్ పద్దం నాగరాజు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పామర్తి కృష్ణ, నాయకులు మరీదు నాగు, మిడియం నారాయణ, సోయం బొడప్ప, కూరం రామకృష్ణ చారి మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఎంసీ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను మహిళా నాయకురాలు పూజల లక్ష్మి ఘనంగా నిర్వహించారు. ఈ తరుణంలో మహిళలు అందరూ ఆనందంగా ఆహ్లాదంగా ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా భద్రాచలం నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ,అకోజు సునీల్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ముగ్గురు విజేతలకు బహుమతులు, 30 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

## భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- మత్తుకు దూరంగా.. మైదానానికి దగ్గరగా..**

**- క్రీడలే యువ భవిష్యత్తుకు బలమైన ఆయుధం**

**- లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి**

లక్ష్మీదేవిపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:



బావోజి తండా గ్రామ పంచాయతీలో భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం యువతకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తూ ఘనంగా జరిగింది. డ్రగ్స్, మత్తు పదార్థాల ముప్పు నుంచి యువతను రక్షించడమే లక్ష్యంగా, క్రీడలను జీవిత మార్గంగా చూపించేలా ఈ టోర్నమెంట్ నిర్వహించటం విశేషంగా నిలిచింది. లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి



మాట్లాడుతూ... డ్రగ్స్ వంటి చెడు అలవాట్లు యువ భవిష్యత్తును నాశనం చేస్తాయని, క్రీడలే ఆరోగ్యం, క్రమశిక్షణ, విజయం వైపు తీసుకెళ్లే నిజమైన మార్గమని స్పష్టంగా చెప్పారు. క్రికెట్ లాంటి ఆటల ద్వారా శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా బలంగా ఎదగవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో బావోజి తండా సర్పంచ్ వంకుడోత్ హతిరాం, పెద్ద తండా సర్పంచ్ లావుడ్యా పూర్ణ, హరియా తండ సర్పంచ్ బుజ్జి, దూదియ తండా సర్పంచ్ రమేష్, గట్టు మల్ల సర్పంచ్ బట్టు కనకరాజు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని యువతను ఉత్సాహపరిచారు. గ్రామ స్థాయి నుంచే క్రీడా ప్రతిభను వెలికితీయాలని, యువత క్రికెట్‌లో ముందడుగు వేయాలని, క్రీడల ద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని వారు పిలుపునిచ్చారు. డ్రగ్స్‌కు 'నో' చెప్పి, మైదానానికి 'యెస్' చెప్పినప్పుడే గ్రామాల భవిష్యత్తు బాగుపడుతుందని స్పష్టం చేశారు. టోర్నమెంట్ సందర్భంగా ఫస్ట్ ప్రైజ్, సెకండ్ ప్రైజ్ షీల్డ్‌లను పెద్ద తండా సర్పంచ్ లావుడ్యా పూర్ణ అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందిస్తూ, మరింత పట్టుదలతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. భగత్ సింగ్ వంటి విప్లవ యోధుడి పేరుతో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్, యువతను డ్రగ్స్ నుంచి దూరంగా ఉంచి, క్రీడల వైపు నడిపించే ఉద్యమంగా మారాలని ఆకాంక్షించారు.

## నైలాన్ మాంజా వద్దు...

**- "ఫ్లై సేఫ్, ఫ్లై గ్రీన్"పై అవగాహనా...**

**- పోస్టర్లను విడుదల చేసిన డీఎఫ్ఓ**

కొత్తగూడెం, జనవరి 12 ప్రభాతవార్త:

పర్యావరణాన్ని కాపాడుతూ సురక్షితంగా గాలిపటాలు ఎగురవేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో "ఫ్లై సేఫ్, ఫ్లై గ్రీన్" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నైలాన్ మాంజా వాడకం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన పోస్టర్లను జిల్లా అటవీ అధికారి కిష్ట గౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... నైలాన్ మాంజా వల్ల పక్షులు, వన్యప్రాణులు మాత్రమే కాకుండా మానవ ప్రాణాలకు కూడా తీవ్ర హాని కలుగుతోందని తెలిపారు. మన వినోద కార్యక్రమాలు పర్యావరణానికి హానికరం కాకుండా ఉండేలా చూసుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. నైలాన్ మాంజాకు ప్రత్యామ్నాయంగా బయోడిగ్రేడబుల్ మరియు పర్యావరణ అనుకూలమైన కాటన్ మాంజాను వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అటవీ శాఖ చేపడుతున్న ఈ అవగాహన కార్యక్రమంలో ఎన్జిఓలు, స్వచ్ఛంద సంస్థలు, యువత చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని అధికారులు కోరారు. కాటన్ మాంజా వాడకం చిన్న మార్పుగా కనిపించినప్పటికీ, అది పక్షుల సంరక్షణతో పాటు పర్యావరణ రక్షణలో గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని వారు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం సోషల్ మీడియా, వర్క్‌షాప్‌లు, కమ్యూనిటీ కార్యక్రమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయబడుతుంది. నైలాన్ మాంజా వాడకాన్ని తగ్గించి, సురక్షితమైన మరియు పర్యావరణ హితమైన గాలిపటాల ఎగురవేతను ప్రోత్సహించడమే ఈ ప్రచార ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని జి. కిష్ట గౌడ్, ఐఎఫ్ఎస్ ,జిల్లా అటవీ అధికారి,భద్రాద్రి కొత్తగూడెం సూచనలు మేరకు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పాల్వొంచ, భద్రాచలం, ఇల్లందు అటవీ డివిజన్ల అటవీ డివిజనల్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆయన అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో పనిచేస్తున్న అన్ని ఫారెస్ట్ రేంజ్ అధికారులు ఈ కార్యక్రమంలో సక్రియంగా పాల్గొన్నారు. అలాగే జె.వి.ఎస్. చంద్రశేఖర్ నాయకత్వంలోని గ్రీన్ వారియర్ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, అటవీ సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు తమ సహకారం అందించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ ప్రజలందరినీ పర్యావరణ అనుకూలమైన గాలిపటాలు ఎగురవేయడం పద్ధతులను అవలంబించాలని కోరుతూ, "సురక్షితంగా – ఆకుపచ్చగా సంక్రాంతిని జరుపుకుందాం" అని పిలుపునిచ్చింది. నైలాన్ మాంజాను వదిలి, కాటన్ మాంజాను ఎంచుకుందాం – పక్షులను, పర్యావరణాన్ని కాపాడుకుందాం.



## పరిమితికి మించి ప్యాసింజర్‌ను ఎక్కించరాదు: డిటిఓ భూషిత్ రెడ్డి

చుంచుపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:

రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం బస్టాండ్ సెంటర్లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పొందుగల భూషిత్ రెడ్డి మాట్లాడుతూ... ఆటోలో పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించారాదని అదేవిధంగా డ్రైవర్ పక్కన ఎవరిని కూర్చొని పెట్టి డ్రైవింగ్ చేయకూడదని డ్రైవర్లకు సూచించారు స్కూలుకి విద్యార్థులను పరిమితికి మించి తీసుకువెళ్లకూడదని వారు హెచ్చరించారు. ఆటోకి తప్పకుండా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని వారు తెలిపారు ట్రాఫిక్ రూల్స్ తూచా తప్పకుండా పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రయాణంలో అతివేగంగా నడపడం అంత శ్రేయస్కరం కాదు



అధిక స్పీడ్ వల్ల యాక్సిడెంట్లు అయ్యే ప్రమాదాలు ఉందని వారు హెచ్చరించారు ప్రయాణికులను వారి గమ్యాలకు సురక్షితంగా చేర్చే బాధ్యత మీపై ఎంతో ఉందని వారు తెలిపారు ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని వారు తెలిపారు ఈ అవగాహన కార్యక్రమంలో ఎఎంవీఐలు రాకేష్, అశోక్, శ్వేతా, మానస ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు...

### విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి , ఎంపీ

**కొత్తగూడెం టౌన్, జనవరి 12 ప్రభాతవార్త:** చుక్కలన్నీ నేలకు దిగి అందాల హరివిల్లును ఆవిష్కరించాయి. అతివల చేతినుంచి జారిన రంగవల్లులు కనువిందు చేశాయి. ముత్యాల ముగ్గులతో సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొంది. ముగ్గులపై ఆసక్తి, పోటీతత్వం ఉన్న మహిళలు తమ ప్రతిభ చూపేందుకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు కొత్తగూడెం కార్పొరేషన్ నుండి మహిళలు, యువతులు తరలివచ్చారు. సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 650 మంది మహిళలు, యువతులు రంగురంగుల రంగవల్లులతో ప్రకాశం స్టేడియంలో ఇంద్రధనుస్సులా మార్చేశారు. ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, ఊకంటి గోపాల్ రావు, నాగేంద్ర త్రివేది, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, గడిపల్లి కవిత, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు ఎండి రజాక్, పితాంబరం, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, టెలికామ్ బోర్డు సభ్యులు బోదాస్ కనకరాజు, నాయకులు పూనెం శ్రీనివాస్, హరి, మాజీ కౌన్సిలర్స్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేసిన ఎమ్మెల్యే



కల్లూరు, జనవరి 12,ప్రభాతవార్త:

కల్లూరు పట్టణం మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో 15 మంది లబ్ధిదారులకు 15,01,740/ రూపాయలు విలువ గల కళ్యాణ లక్ష్మి ్ర, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు 23 మందికి 6,03,500/ రూపాయలు విలువ గల చెక్కులను సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు అందించడమే కాకుండా, ఆ కుటుంబ ఆరోగ్య సంక్షేమ వివరాలు కూడా తెలుసుకుంటూ,కల్లూరు పట్టణంలోని వార్డులోని ప్రజలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకు వివరించారు ఎమ్మెల్యే రాగమయి దయానంద్. కళ్యాణ లక్ష్మి ్ర చెక్కులు అందుకున్న లబ్ధిదారి కుటుంబాల్లో చిరునవ్వులు... ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్య మంత్రి బట్టి, మంత్రి తుమ్మల , పొంగులేటి ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపాలిటీలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎన్నుకొని వారిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ కాంగ్రెస్ నాయుకులు పసుమర్తి చంద్రరావు,కల్లూరు తహసీల్దార్, కల్లూరు పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కన్నీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



పెనుబల్లి, జనవరి 12, ప్రభాతవార్త:

యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ, సమాజంలో పెరుగుతున్న చెడు అలవాట్లకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కన్నీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ - సీజన్ 1 పోస్టర్‌ను సోమవారం వియమ్ బంజరు సర్కిల్ సీఐ ముత్తిలింగం అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ ముత్తిలింగం మాట్లాడుతూ, యువత బెట్టింగ్, గంజాయి, మద్యం వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ రాష్ట్రస్థాయి డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ను 6 ఓవర్ల నాకౌట్ విధానంలో నిర్వహించనుండగా, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 60 జట్లు పాల్గొననున్నాయి. ప్రతి జట్టులో 7 మంది ఆటగాళ్లు ఉండనున్నారు.ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచే జట్టుకు రూ.40,000 నగదు బహుమతి మరియు ట్రోఫీ, రన్నర్స్‌అప్ జట్టుకు రూ.20,000 నగదు బహుమతి మరియు ట్రోఫీ అందజేయనున్నారు. అదనంగా, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, ఉత్తమ బ్యాట్స్‌మన్, ఉత్తమ బౌలర్ అవార్డులు అందించి ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించనున్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాభిమానులు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ టోర్నమెంట్ యువతకు స్ఫూర్తినిచ్చే క్రీడా వేడుకగా నిలవనుందని పెనుబల్లి క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.

## పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ చేసింది శూన్యం
- ఎన్నికలవేళ అభివృద్ధి కమిటీ పేరుతో కాంగ్రెస్ కొత్త డ్రామా
- హామీ కార్డులను ఇంటింటికి వెళ్లి చూపి ప్రచారం చేయాలి
- పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు




మధిర జనవరి 12 ప్రభాతవార్త:

పదేళ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లి మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కోరారు. సోమవారం మధిర పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎన్నికల సన్నాహక సమావేశంలో నామ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీ పత్రాలను పంచి మూడు నెలల్లో వాగ్దానాలను అమలు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని, రెండేళ్లు గడిచిన హామీ పత్రం బాకీ పత్రంగా మారిందే తప్ప అమలు శూన్యం అన్నారు. రెండేళ్ల కాలంలో మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి జరిగింది శూన్యమని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పేరుతో రోడ్లను ధ్వంసం చేశారని వాటి మర్మతులే చేయలేని వారు పట్టణ అభివృద్ధి చేస్తారా అని ఆయన ప్రశ్నించారు.తమ ప్రభుత్వ హాయంలోనే సెంట్రల్ లైటింగ్, ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, పార్కులు, ఇండోర్ స్టేడియం, వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు సహా కోట్లాది రూపాయలతో పట్టణ అభివృద్ధి చేశామన్నారు. పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజల వద్దకు తీసుకువెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన శ్రేణులకుపిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టినా మెరుగైన ఫలితాలు సాధించామని ఈ ఎన్నికల్లో కారు గుర్తు ఉంటుంది కాబట్టి కేసీఆర్ పాలన కోరుకునే ప్రతి ఒక్కరు కారు గుర్తు కోసం చూస్తున్నారని తద్వారా ఇంకా మంచి ఫలితాలను సాధించడం ఖాయం అన్నారు. సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

## మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు రూ.15 కోట్లు మంజూరు

- ఈ నెల 16న అభివృద్ధి పనులకు భూమి పూజ
- వంద పడకల ఆసుపత్రినీ ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం

మధిర జనవరి 12 ప్రభాతవార్త :

మధిర మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ 15 కోట్లు నిధులు మంజూరయ్యాయి. గత ఏడాది సెప్టెంబర్ అక్టోబర్ నెలల మధ్యకాలంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా ఈ నిధులకు సంబంధించి పనుల ప్రతిపాదనకు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. గతంలో మున్సిపాలిటీలో నిలిచిపోయిన పనులకు ఇతర అభివృద్ధి పనుల కోసం 15 కోట్ల రూపాయల తో ప్రతిపాదనలను మున్సిపల్ శాఖ సిద్ధం చేసింది. అయితే పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా డిప్యూటీ సీఎం అడ్మినిస్ట్రేషన్ అండ్ డెవలప్మెంట్ కమిటీ ఇన్ ఏర్పాటుచేసి ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలు అవసరమైన అభివృద్ధి పనులకు సంబంధించి నివేదికలను సిద్ధం చేయాలని తదనుగుణంగా 15 కోట్ల రూపాయల నిధులను ఆయా పనుల కోసం కేటాయించి కొత్త ప్రతిపాదనలను రూపొందించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గతంలో ప్రతిపాదించిన పనులను రివైజ్ చేసి కొత్తగా ఇల్లందులపాడు అంబారుపేట జిలుగుమాడు మడుపల్లి గ్రామాలలో స్మశాన వాటికల అభివృద్ధి డంపింగ్ యార్డ్ కు అదనపు పనులు 11 నుండి 22 వార్డుల మధ్య కాలువలపై సీసీ నిర్మాణాలు, పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాలలో ఓపెన్ జిమ్ మూత్రశాలల మరమ్మత్తులు మున్సిపాలిటీ నిర్వహణకు సంబంధించి వాహనాల కొనుగోలు విద్యుత్ ఉపకరణాల కొనుగోలు తదితర ప్రతిపాదిత పనులకు నిధులను వినియోగించే పరిపాలనా మంజూరు చేశారు. ఈ అభివృద్ధి పనులకు ఈనెల 16న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజలు చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. అలాగే పట్టణంలో నిర్మాణం పూర్తి చేసుకొని అతను మౌలిక వసతుల కల్పన దిశగా 6 కోట్ల నిధులతో పనులు చేపడుతున్న వంద పడకల ఆసుపత్రి ని అదే రోజు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా బట్టి విక్రమార్క ప్రారంభించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## మున్సిపల్ చైర్మన్ పదవి వస్తే తప్ప అభివృద్ధి చేయరా

- పట్టణంలో పర్యటించిన "పోతినేని" నాయకులు

మధిర జనవరి 12 ప్రభాతవార్త :



మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు చైర్మన్ పదవిని కాంగ్రెస్కి ఇస్తే తప్ప అభివృద్ధి చేయరా అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రశ్నించారు. సోమవారం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కాలంగా మధిర మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన పరిస్థితి లేకుండ పోయిందన్నారు. లెదర్ పార్క్ ఏర్పాటు డంపింగ్ యార్డ్ పనులు చేపట్టలేదు అన్నారు. అభివృద్ధి పేరుతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులతో ప్రజలు ఒకరిద్దరూ మృత్యువాత పడగా పలువురు తీవ్రగాయాల పాలై ఆసుపత్రిలో చేరిన పరిస్థితులు ఉన్నాయని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అభివృద్ధి పనుల పేరుతో నిధుల కేటాయించి హడావుడి చేస్తున్నారని విమర్శించారు.

### - పోతినేని సుదర్శన్ రావు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలను ఈరోజు సిపిఎం బృందం పరిశీలించింది. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలు వచ్చేంతవరకు మధిర మున్సిపాలిటీలోని ప్రజలు పాలకులకు గుర్తురావకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. నిత్యం మధిర పట్టణం కొరకు అది చేస్తాం ఇది చేస్తామని హామీలు ఇవ్వడం తప్ప మధిర మున్సిపాలిటీ ప్రజలకు కొత్తగా ఒరిగింది ఏమీ లేదని అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారంతో రెండేళ్లుగా డిప్యూటీ సీఎం గా కొనసాగుతున్న బట్టి విక్రమార్క కు మధిర పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు తీరిక లేకుండా పోయిందన్నారు. మున్సిపాలిటీగా చైర్మన్ వార్డు సభ్యులను గెలిపిస్తే తప్ప ఇచ్చిన హామీలను అమలు చేసే పరిస్థితి ఉండదా అని అధికార పార్టీ నాయకులను ఆయన ప్రశ్నించారు. ప్రజలు ఆలోచించి నిత్యం హామీలుతో సంతృప్తి పడకుండా ప్రజా సమస్యలపై చైతన్యవంతంగా పరిష్కరించే వారిని గెలిపించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు శీలం నరసింహారావు పాపినేని రామ నరసయ్య పడకంటి మురళి మందడపు ఉపేంద్ర రావు షేక్ సుకూర్ దోర్నాల విజయ్ షేక్ జానీ పాల్గొన్నారు.

## రా మెటీరియల్ కొరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానం

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

ఖమ్మం, జనవరి 12, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ ఐటిఐలో వివిధ కోర్సులకు అవసరమైన రా మెటీరియల్ ను ప్రొక్యూర్మెంట్ కమిటీ ద్వారా కొనుగోలుకు సీల్డ్ కోటేషన్లను అహ్వానిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీఎస్టీ నమోదు కలిగిన సంస్థలు మాత్రమే ట్రేడ్ వారిగా మెటీరియల్ జాబితాను ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ నుంచి పొంది, జనవరి 12 నుండి 22 వరకు ప్రభుత్వ ఐటిఐ, ఖమ్మం కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాక్సులో సీల్డ్ కొటేషన్లు వేయాలని, నిబంధనల ప్రకారం తక్కువ ధర పేర్కొన్న సంస్థను సరఫరా ఆర్డర్ల కోసం పరిగణించడం జరుగుతుందని, మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9705915736 కు సంప్రదించాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.